


# వీరి చదువులకు.. గోదాములే దిక్కాయే..!

**అర్థాంతరంగా నిలిచిన భవన నిర్మాణ పనులు.. రెండేళ్లుగా నరకయాతన విద్యార్థులు.. మధ్యాహ్నం భోజనానికి కిలోమీటరు తప్పని నడక.. మూత్రశాలలకు ఇబ్బందులు..**

**గోపాలపేట జనవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాఠశాల గదుల నిర్మాణానికి బిల్లులు ఇవ్వకపోవడంతో పాఠశాల భవన నిర్మాణం అర్థాంతరంగా నిలిచిపోయింది. దీంతో ఆ పాఠశాల విద్యార్థులు చదువుకోవడానికి సరైన వసతి లేకపోవడం పట్ల ఇబ్బందులకు గురవుతున్న వైనం. వనపర్తి జిల్లా గోపాలపేట మండలం మున్ననూరు గ్రామంలో ప్రాథమిక పాఠశాల శిథిలావస్థకు చేరి ఇబ్బందులకు గురవుతున్నారని ఆ గ్రామ ప్రజలు ధర్నాలు వినతి పత్రాలతో దిగివచ్చిన తెలంగాణ ప్రభుత్వం అదనపు గదుల కోసం 26 లక్షలు మంజూరు చేసింది. కాదా 2022 జూన్ 19న తెలంగాణ రాష్ట్ర రాజకీయ నాయకులు హంగు ఆర్భాటాలతో నూతన గదుల నిర్మాణానికి కొబ్బరికాయలు కొట్టి శంకుస్థాపనలు చేశారు. అదే గ్రామానికి చెందిన కాంట్రాక్టర్లు నాగ శేషయ్య యాదగిరి సాయి రాములు అప్పులు చేసి పనులు ప్రారంభించారు. రెండు గదులకు గాను జడ్పీ నిధుల నుంచి తొమ్మిది లక్షలు మండల పరిషత్ నుంచి 17 లక్షలు మంజూరు చేశారు. గదుల నిర్మాణం పై కప్పు దశ రాగానే, ఈ పాఠశాలకు అదనంగా రెండు గదులు నిర్మించాలని మన ఊరు మనబడి పథకంలో చేర్చారు. మొత్తానికి బిల్లు ఇప్పిస్తామని మండల ఎంపీపీ కాంట్రాక్టర్లు తెలిపారు. కాంట్రాక్టర్లు నాలుగు గదులు ఒక హాల్, నిర్మాణానికి పనులు చేశారు. 15 లక్షలు అప్పులు చేసి పనులు చేశారు. ఇప్పటికీ రెండేళ్లు గడుస్తున్నా ఒక్క బిల్లు కూడా రాకపోవడంతో , కాంట్రాక్టర్లు ఎవరికి చెప్పుకోవాలా అర్థం కాక 15 లక్షలకు వడ్డీ కలిపి 20 లక్షలు చేరుకుంది. బిల్లులు రాకపోవడంతో లాభంధిపోమంటున్నారు. దీంతో పాఠశాల భవనం పూర్తి కాకపోవడంతో విద్యార్థుల విద్యా బోధన రైతు గోదాంలోనే కొనసాగుతుంది. ఈ పాఠశాలలో ఏడు మంది ఉపాధ్యాయులు 300 మంది విద్యార్థులు ఉన్నారు. మూడు తరగతులు, 7వ, 6వ, 5వ తరగతులు రైతు గోదాంలో కొనసాగుతుండగా 4,3,2,1 లో తరగతులు శిథిలావస్థలో ఉన్న పాత పాఠశాలలోనే విద్యా బోధన జరుగుతుంది. ముఖ్యంగా ఈ రైతు గోదాంలో చదువుకుంటున్న విద్యార్థులు విద్యార్థినిలు తీవ్ర ఇబ్బందులకు గురువుతున్నారు. గ్రామంలో నుంచి రైతు గోదాం లో వద్దకు వెళ్లి చదువుకోవాలంటే సుమారుగా కిలోమీటర్ల దూరం ఉంది. విద్యార్థులు మధ్యాహ్న భోజనం తినాలంటే ఇంత దూరం కావాల్సి ఒదే. మధ్యలో ఆడపిల్లలను ఆకతాయిలు ఇబ్బందులకు చేస్తున్నారు. అంతేకాకుండా ఆడపిల్లలకు ఏమైనా జరిగితే ఎలా అని విద్యార్థినిల తల్లిదండ్రులు ప్రశ్నిస్తున్నారు. అంతేకాకుండా ఈ రైతు గోదాంలో మూత్రశాలను లేక విద్యార్థినిలు ఆరు బయటకు వెళ్లే పరిస్థితి దాపురించింది. విద్యార్థినిలు పొలాల్లోకి వెళితే అక్కడ ఏమైనా అవాంఛనీయ సంఘటనలు జరిగే అవకాశాలున్నాయి. అదే విధంగా విద్యార్థులు ఊర్లోకి వెళ్లి మధ్యాహ్నం భోజనం చేసుకుని వచ్చేవరకు సుమారుగా గంట సమయం వృధా అవుతుంది. అంతేకాకుండా వచ్చే మాటల్లో విద్యార్థులు ఇండ్లలోకి వెళ్లి కోడుతున్నారని ఉపాధ్యయులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా తెలంగాణ రాష్ట్రప్రభుత్వం ఇవ్వని బిల్లులు మరి కాంగ్రెస్ ప్రభుత్వం ఈ పాఠశాల భవన నిర్మాణానికి బిల్లులు ఇచ్చి పాఠశాల భవనం పూర్తి అయ్యేలా కాంగ్రెస్ ప్రభుత్వం చూడాలని అదే విధంగా ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలు కూడా తీర్చాలని గ్రామ ప్రజలు విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.



రైతుగోదాంలో చదువుతున్న విద్యార్థులు



మూత్రశాలలేక బయటికి చెట్ల పొదల్లోకివెళ్తున్న విద్యార్థినిలు



మధ్యాహ్న భోజనానికి నడుచుకుంటూ వెళ్తున్న విద్యార్థులు

### మూత్రశాలలు లేక ఇబ్బందులు పడుతున్నాం..



ప్రభుత్వం పాఠశాల భవన నిర్మాణం నిర్మించకుండా మమ్మల్ని రైతు గోదాంలో చదువుకోమనడం చెప్పడం వల్ల ఇక్కడ మూత్రశాలలు లేక మేము చెట్ల పొదల్లోకి పొలాల్లోకి వెళ్తున్నాము. అక్కడ కొంతమంది ఆకతాయిలు వచ్చి చూస్తున్నారు. ఈ సమస్య మమ్మల్ని చాలా ఇబ్బందులు పడుతున్నాయి.

షర్మిల సెవెంత్ క్లాస్

### అన్నం తిని రావాలంటే చాలా దూరం వెళ్లాలి..

గోదాంలో చదువుకుని మధ్యాహ్నం అన్నం తిరి రావాలంటే కిలోమీటర్ నడిచి వెళ్లాలి రోజు చాలా ఇబ్బందులు పడుతున్నాం. అంతేకాకుండా అన్నం తినడానికి వెళుతుంటే కుక్కలు వెంబడి పడుతున్నాయి. చాలా భయం వేస్తుంది గోదాంలో పాములు వస్తున్నాయి.

గణేష్, సెవెంత్ క్లాస్

### సమయం చాలడం లేదు..



గతంలో కూడా మున్ననూరు పాఠశాల శిథిలావస్థకు చేరి చాలా ఇబ్బం దులు పడే వారం. ప్రజలు ఒత్తిడితో తెలంగాణ ప్రభుత్వం రెండు కొత్త గదులు నిర్మించాలని నిదులు మంజూరు చేసింది. రైతు గోదాం పక్కనే ప్రభుత్వ స్థలంతో పాఠశాల భవన నిర్మాణం పనులు ప్రారంభించారు. పూర్తి కాకపోవడంతో మూడు తరగతులను రైతుగోదాంలో నుంచి విద్యార్థులు ఊర్లో ఉన్న పాఠశాలకు వెళ్లి తిని రావాలంటే గంట సమయం వృధా అవుతుంది.

ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసులు




మహబూబ్‌నగర్ వార్త

నాగర్‌కర్నూల్ /వనపర్తి /జోగులాంబ గద్వాల /నారాయణపేట


## ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించెందుకు మొబైల్ యాప్..!

**ఈ.ఎస్.యం.ఎస్ యాప్ ను ఉపయోగించటం పై వీడియోకాన్ఫరెన్స్ తేజస్ నంద లాల్ పవార్**

**వనపర్తి ప్రతినిధి,జనవరి23,ప్రభాతవార్త:** రాబోయే పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించి ప్రలోభాలను అరికట్టేందుకు కేంద్ర ఎన్నికలకమిషన్ ఈ.ఎస్.యం.ఎస్.(ఎలక్షన్ సీజర్ మేనేజ్మెంట్ సిస్టమ్) మొబైల్ యాప్ ను మరింత ఆదునికరించినట్లు కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ అన్నారు. మంగళవారం ఉదయం కేంద్ర ఎన్నికల కమిషన్ నుండి దేశంలోని అన్ని రాష్ట్రాల ఎన్నికల ప్రధాన అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, నోడల్ అధికారులతో ఈ.ఎస్.యం.ఎస్ యాప్‌ను ఉపయోగించటంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అవగాహన కల్పించారు. ఎన్నికల కమిషన్ సాంకేతిక అధికారి సంతోష్ ఫతారియ మొబైల్ యాప్ పనితీరు, ఉపయోగించే విధానాన్ని వివరించారు. ఈసందర్భంగా కలెక్టర్ జిల్లానోడల్ అధికారులకు వివరిస్తూ ఈ.ఎస్.యం.ఎస్ యాప్‌ను తెలంగాణ ఎన్నికలసందర్భంగా ప్రవేశ పెట్టడం జరిగిందని, అప్పుడు జిల్లాకమిటీ మాత్రమే లాగిన్ అయి సీజ్ చేసిన మొత్తాన్ని యాప్‌లో నమోదు చేసేవారమన్నారు. ప్రస్తుతం ఈ యాప్ ను ఆధునీకరించి ఎఫ్.ఎస్.టి, సర్విలియన్ స్టాటిస్టికల్ టీం, ఇతర సీజర్ బృందాలు ఈ మొబైల్ యాప్ ను ఉపయోగించి ఎక్కడ తనిఖీలు చేస్తారో అక్కడే పట్టుబడిన డబ్బు, లిక్కర్, ఇతర సామాగ్రిని మొబైల్ యాప్‌లో నమోదు చేయాల్సి ఉంటుందన్నారు. మొబైల్ యాప్ లో ఫీడ్ చేసిన అనంతరం ఇది జిల్లా, రాష్ట్ర ఎన్నికల అధికారి, కేంద్ర ఎన్నికల అధికారుల పర్యవేక్షణలో ఉంటుందన్నారు. ఒకసారి సీజ్ చేసిన వివరాలు అదేరోజు రాత్రి 12 గంటల వరకు మాత్రమే మార్పు చేర్పులకు అవకాశం ఉంటుందని 12 తర్వాత రాష్ట్ర ఎన్నికల కమిషన్ పరిధిలోకి వెళ్ళిపోతుందని తెలిపారు. అంతకు ముందు పలుసార్లు రికార్డులు రాయడం, డబుల్ రికార్డులు కావడం వంటి సమస్యలు ఉండేవని ఇక ఈ యాప్ ద్వారా ఎలాంటి సమస్యకు చెక్ పెట్టినట్లు అయిందన్నారు. ఈ మొబైల్ యాప్ పై త్వరలో నోడల్ అధికారులకు డెమో క్లాస్ ఇప్పించి సమర్ధవంతంగా ఉపయోగించే విధంగా తర్ఫీదు ఇవ్వడం జరుగుతుందన్నారు. అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, డి.ఎస్పీ ఆనంద్ రెడ్డి, జిల్లా అధికారులు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు.



వీడియో కాన్ఫరెన్స్‌లో మాట్లాడుతున్న తేజస్ నంద లాల్ పవార్

### శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో

## ప్రచారం చేస్తే కఠిన చర్యలు :ఎస్పీ యోగేష్ గౌతమ్

**నారాయణపేట ప్రతినిధి,జనవరి23 ప్రభాతవార్త :** శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో పోస్టులు పెడితే కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ హెచ్చరించారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ అయోధ్యలో శ్రీరామ విగ్రహ ప్రతిష్టాపన సందర్భంగా నారాయణపేట జిల్లా కోస్గి మండల కేంద్రంలో నిర్వహించిన శోభాయాత్రలో ఇరు వర్గాల మధ్య జరిగిన ఘటనలో ఏడుగురిపై ఇప్పటికే పలు సెక్షన్ల కింద కేసు నమోదుచేయడం జరిగింది. మరికొంత మందిపై విచారణ చేస్తున్నామని అన్నారు. వారికి సంబంధించిన వివరాలు, వీడియోస్ తమ దగ్గర ఉన్నాయని వారిపై చట్ట – మిగతా2లో..



ఎస్పీ యోగేష్ గౌతమ్

## ఈఎస్ఎంఎస్‌పై అవగాహన కలిగి ఉండాలి

**నారాయణపేటజిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష**

**నారాయణపేట ప్రతినిధి,జనవరి 23 ప్రభాతవార్త :** ఈఎస్ఎంఎస్‌పై అధికారులు అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో జరిగిన ఈఎస్ఎంఎస పై ఆన్‌లైన్ శిక్షణకు సంబంధించి ఎలక్షన్ కమిషన్ న్యూఢిల్లీ కార్యాలయం నుంచి పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా అవగాహన కల్పించారు. దీనిపై జిల్లాకలెక్టర్ మాట్లాడారు. అందరు ఎంసిసి నోడల్ అధికా రులు, ఐటి, ఎక్సైజ్, కమర్షియల్ ట్యాక్స్ అధికారులు, బ్యాంకర్లు, ఎస్ఎస్టీలు, ఎఫ్ఎస్టీలు తప్పనిసరిగా ఈఎస్ఎంఎస్‌ఆప్‌ను చరవాణిలో ఇన్‌స్టాల్ చేసుకోవాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో స్వాధీనం చేసుకున్న డబ్బులు ఆటోమెటిక్‌గా ఆప్‌లో అప్‌డేట్ అవుతుందని తెలిపారు. ఈఆప్‌తో నకిలీ సమాచారాన్ని తొలగించొచ్చన్నారు. అదేవిధంగా సరైన సమాచారం అందుబాటులో ఉంటుందని వివరించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న కలెక్టర్

## ఆరో ప్లాంట్ రిపేరుకు రెండున్నరేళ్లు..!

**విద్యార్థులకు కనీస అవసరాలు కల్పించకపోవడం అభివృద్ధా మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి**

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 23 ప్రభాతవార్త :** విద్యార్థులకు కనీస వసతులే కల్పించలేకపోతే దేశం అభివృద్ధి ఎలా చెందుతుందని ఎమ్మెల్యే యెన్నం శ్రీనవాస్‌రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. మంగళవారం మహబూబ్‌నగర్ పట్టణంలోని ప్రభుత్వ ఒకేషనల్ జూనియర్ కళాశాలలో ఎమ్మెల్యే తన సొంత నిధులతో ఏర్పాటు చేసిన ఆర్వో వాటర్ ప్లాంట్‌ను ఆయన ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాలుగా ఆర్ఓ ప్లాంట్‌ను రిపేర్ చేయకుండా జాప్యం చేసారంటే, విద్యార్థుల పైన, విద్యా వ్యవస్థపై గల గత బిఆర్ఎస్ ప్రభుత్వం విధానాలు అర్థం చేసుకోవచ్చని ఆయన అన్నారు. కనీసం విద్యార్థుల దాహార్తిని తీర్చేందుకు కూడా పది సంవత్సరాల పాలనలో బిఆర్ఎస్‌కు సమయం లేకపోయిందా అని ఆయన ప్రశ్నించారు. ఇకనుంచి పాఠశాలలో కానీ, కళాశాలలో కానీ విద్యార్థులకు ఏ విధమైన మౌలిక సదుపాయాలు కావాలన్నా, ఏ సమస్యలు ఉన్న వాటిని వీలైనంత త్వరగా పూర్తి చేయడానికి, నేను, జిల్లా అధికారులు కూడా సిద్ధంగా ఉన్నారని ఆయన స్పష్టం చేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్స్ గోపాల్, భగవంతాచారి, లెక్చరర్స్ నందూరి శ్రీనివాస్, నర్సింహరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.



ఆర్వో ప్లాంట్‌ను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే శ్రీనివాస్‌రెడ్డి



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే

## భూసేకరణ వివరాలు ధరణి పోర్టల్‌లో మార్కింగ్ చేయాలి : జిల్లా కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి,జనవరి 23,ప్రభాతవార్త :** జిల్లాలో కొనసాగుతున్న నీటి పారుదల ప్రాజెక్టులకు సంబంధించి పూర్తయిన భూసేకరణకు వివరాలను అవార్డుయుక్తంగా ధరణి పోర్టల్‌లో మార్కింగ్ చేయాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్ లో నీటి పారుదల, రెవెన్యూ అధికారులతో భూసేకరణ, పునరావాసం పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ... పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ స్కీమ్ పరిధిలో సంబంధిత తహసీల్దార్లు ఆర్అండ్ఆర్ కొంకలపల్లి, బండరావిపాకుల సెంటర్లలో స్కూల్‌బిల్డింగ్స్ కొరకు అనువైన స్థలం ఎంపిక చేయాల్సిందిగా ఆదేశించారు. అదేవిధం గా, గోపాల్ దిన్నె రిజర్వాయర్‌కు సంబంధించి పురోగతిపై ఇరిగేషన్ ఎస్ఈతో సమీక్షించారు. గత రెండు సంవత్సరాలక్రితం చేపట్టిన గణపసముద్రం, బుద్దారం, ఖాన్ చెరువు రిజర్వాయర్లకు సంబంధించి పురోగతిని సంబంధిత అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా రిజర్వాయర్ల ఫీల్డ్‌లో ఉన్న సమస్యలు తొలగించి, ల్యాండ్ సర్వే పూర్తిచేయాలని ఆదేశించారు. అదేవిధంగా, ప్రాజెక్టుల – మిగతా4లో..



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

## రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేవరకు కార్యకర్తలు కష్టపడి చేయాలి..

- సీడబ్లూసి ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీ చంద్‌రెడ్డి
- దేవరకద్రలో కాంగ్రేస్ పార్టీ నియోజకవర్గ విస్తృతస్థాయి సమావేశం
- హాజరైన మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిదిలోని ఎమ్మెల్యేలు
- కార్యకర్తల పెద్దఎత్తున బైక్ ర్యాలి

**దేవరకద్ర,జనవరి 23 ప్రభాతవార్త:** రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యేవరకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి చేయాలని సీడబ్లూసి ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీ చంద్‌రెడ్డి అన్నారు. పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేయాలని ఆయన సూచించారు. దేవరకద్రలో మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ స్థాయి కాంగ్రేస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డితో పాటు మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిదిలోని జిల్లా ఎమ్మెల్యేలతో కలసి చల్లా వంశీ చంద్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్బంగా స్థానిక శ్రీనివాస గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటుచేసిన సమావేశంలో పార్టీనాయకులు, కార్యకర్తలనుద్దేశించి సీడ బ్లూసి ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీ చంద్‌రెడ్డి ప్రసంగించారు. భారత్‌జోడోయాత్ర పేరుతో దేశాన్ని ఐక్యం చేసేందుకు కన్యాకుమారి నుండి కాశ్మీర్ వరకు దాదాపు 4080 కిలోమీటర్ల మేర రాహుల్ గాంధీ పాదయాత్ర చేశారన్నారు. రాహుల్‌గాంధీ ప్రధాని అయ్యే వరకు వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ప్రతి కార్యకర్త కష్టపడి పని చేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో అందరం శాసనసభ ఎన్నికల తరహాలోనే కష్టపడి పనిచేద్దామన్నారు. పార్టీ గెలుపు ప్రతి కార్యకర్త భుజస్కందాలపై ఉందని చల్లా వంశీ చంద్‌రెడ్డి అన్నారు.

**కార్తకర్తలకు అండగా పార్టీ: ఎమ్మెల్యే మదుసూధన్‌రెడ్డి**

సమావేశంలో దేవరకద్ర ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో 12ఏళ్ళు, నియోజకవర్గంలో 15ఏళ్ళు అధికార ం లేకున్నా, అక్రమకేసులు బనాయించినా, బెదిరించినా. పార్టీని నమ్ముకొని ఉన్న నాయకులను, కార్యకర్తలకు పార్టీ అండగా నిలబడుతుందన్నారు. కార్యకర్తల కృషితోనే ఎమ్మెల్యేగా గెలిచానన్నారు. నా గెలుపు వేనుక కార్యకర్తలు, నాయకుల కృషి చాలా ఉందన్నారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రతికార్యకర్త ఇప్పటి నుండే క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. అలాగే మక్తల్, నారాయణపేట, మహబూబ్‌నగర్ ఎమ్మెల్యేలు వాకిటిశ్రీహరి, పర్ణికరారెడ్డి, యెన్నం శ్రీనివాస్‌రెడ్డిలు కూడ సమావేశంలో ప్రసంగించారు.

**దేవరకద్రలో కాంగ్రేస్ భారీ బైక్ ర్యాలి..**

దేవరకద్రలో మంగళవారం కాంగ్రేస్ పార్టీ భారీ బైక్ ర్యాలినిర్వహించింది. దేవరకద్రలో జరిగే నియోజకవర్గ స్థాయి కాంగ్రేస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశానికి హాజరయ్యే సీడబ్లూసి ప్రత్యేక అహ్వానితులు చల్లా వంశీ చంద్‌రెడ్డితో పాటు స్థానిక ఎమ్మెల్యే జి.మదుసూధన్‌రెడ్డి, మహబూబ్‌నగర్ పార్లమెంట్ పరిదిలోని ఎమ్మెల్యేలకు మండల పరిదిలోని చౌదర్‌పల్లి స్టేజి వద్ద మండల కాంగ్రేస్ నాయకులు ఘనంగా స్వాగతం పలికారు. వారిని సన్మానించారు. అనంతరం అక్కడి నుండి వారితో కలసి దేవరకద్రలోని సమావేశ స్థలం వరకు బైక్ ర్యాలి నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కర్యకర్తలు అధికసంఖ్యలో పాల్గొన్నారు. ర్యాలిలో పెద్దఎత్తున నినాదాలిచ్చారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ఆర్గనైజింగ్ కార్యదర్శి అరవింద్ కుమార్‌రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు అంజిల్‌రెడ్డి, నాయకులు హన్మంత్‌రెడ్డి, కొండారెడ్డి, ఆదిహన్మంత్‌రెడ్డి, రాఘవేందర్‌రెడ్డి, కిషన్‌రావు, అంజన్‌కుమార్‌రెడ్డి, చందూగౌడ్, వర్మ, లతో పాటు ఆయా గ్రామాలకు చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు అదిక సంఖ్యలో పాల్గొన్నారు.





మాట్లాడుతన్న చల్లా వంశీ చంద్‌రెడ్డి



హాజరైన పార్టీ నాయకులు,కార్యకర్తలు

## వంద రోజుల్లో ఆరు గ్యారంటీ పథకాలను ప్రభుత్వం అమలు చేస్తుంది..

**ముఖ్యమంత్రి తెలంగాణకు పెట్టుబడులు తీసుకొచ్చారు**
**మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదు**
**కాంగ్రెస్ ప్రభుత్వాన్ని విమర్శించే అర్హత బిఆర్ఎస్ పార్టీకి లేదు**
**పార్టీ ఆదేశిస్తే ఎంపిగా పోటీచేస్తా**
**విలేఖరుల సమవేశంలో మాజీ ఎంపి మంద జగన్నాథం**

**ఇటిక్యాల,జనవరి 23 ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కొనసాగుతుందని వంద రోజుల్లోనే 6 గ్యారంటీ పథకాలను పేద ప్రజలకు ప్రభుత్వం అమలు చేస్తుందని ఇప్పటికే రెండు పథకాలు అమలులో ఉన్నాయని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి దావోస్‌లో పర్యటించి వేలకోట్ల రూపాయల పెట్టుబడులు పెట్టేందుకు ఒప్పందాలు జరిగాయని పెట్టుబడులతో రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు దొరుకుతాయని బిఆర్ఎస్ పార్టీకి చెందిన మాజీ మంత్రులు కెటిఆర్, హరీష్ రావు, ఎమ్మెల్సీ కవిత ప్రభుత్వంపై లేనిపోని ఆరోపణలు చేస్తూ బురద జల్లుతున్నారని వారికి కాంగ్రెస్ ప్రభుత్వంపై మాట్లాడే అర్హత లేదని మేడిగడ్డ ప్రాజెక్టు నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించలేదని విజిలెన్స్ కమిటి కూడా తేల్చిందని కాంగ్రెస్ పార్టీ ఆదేశిస్తే నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుండి ఎంపిగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎంపి మంద జగన్నాథం వివరించారు. మంగళవారం మండల పరిధిలోని కొండేరు గ్రామంలోని ఆయన నివాసంలో స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి విలేఖరుల సమవేశం నిర్వహించారు. ఈసందర్భంగా మాజీ ఎంపి మంద జగన్నాథం మాట్లాడుతూ ఆర్థిక వ్యవస్థను దారిలో పెట్టేందుకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఆర్థిక వ్యవస్థపై అధికారులతో చర్చిస్తున్నారని ప్రజలపై భారం పడకుండా నిధులను సేకరించి 6 గ్యారంటీ పథకాలను అమలు చేసేందుకు ప్రభుత్వం ఆలోచిస్తుందని రైతుబంధుపై బిఆర్ఎస్ పార్టీ నేతలు ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారని ప్రతిఒక్క రైతుకు కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బంధు నిధులు జమ అవుతుందన్నారు. అదేవిధంగా తెలంగాణకు పెట్టుబడులు పెట్టిన ఆ దానిపై బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నేతలు సీఎంపై విమర్శలు చేస్తున్నారని యువతకు రాష్ట్రానికి మేలు జరిగేందుకే తెలంగాణ రాష్ట్రంలో ఆదాని పెట్టుబడులు పెడితే వారిపై విమర్శలు చేస్తున్నారని ఆయన వారిపై మండిపడ్డారు. మీరు కూడా ఆదానిపై గతంలో మాట్లాడలేదా అని గుర్తు చేస్తూ బిఆర్ఎస్, బిజెపి, ఎంఐఎం, పార్టీలు ఎన్నికల్లో చీకటి ఒప్పందాలు చేసుకుందని ఆరోపించారు. పదేళ్లపాటు ప్రభుత్వం ప్రజలకు చేసిన మోసాలను గుర్తించి ప్రజలు ప్రభుత్వ మార్పు కోరుకున్నారని గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలోనే ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ ఇతర కులాల పేద వర్గాలందరికి ప్రతి పథకంలో ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. అయితే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి రెండు నెలలు కాలేదని అప్పుడే బిఆర్ఎస్‌పార్టీ నాయకులు, నేతలు ప్రభుత్వం పడిపోతుందని బ్లాక్‌మెయిల్ చేస్తున్నారని మండిపడ్డారు. తాను బిఆర్ఎస్ పార్టీ నుండి ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ చేరిన సమయంలో గతంలో 4సార్లు ఎంపిగా పని చేశానని అలాంటి సీనియర్‌గా నాకు కాంగ్రెస్ పార్టీ నాగర్‌కర్నూల్ పార్లమెంట్ నుండి ఎంపిగా అవకాశం కల్పిస్తామని హామీకూడా ఇచ్చిందని అందుకు పార్టీ ఆదేశిస్తే నాగర్‌కర్నూల్ ఎంపిగా పోటీ చేసేందుకు తాను సిద్ధంగా ఉన్నానని మాజీ ఎంపి మంద జగన్నాథం ప్రకటించారు. ఈ సమావేశంలో అలంపూర్ నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎర్రవల్లి సర్పంచ్ రవి, మండల పార్టీ అధ్యక్షుడు వెంకటేష్ యాదవ్, మాజీ ఎంపిటిసి శేషన్‌గౌడ్, రుక్మానందరెడ్డి, లింగరాజు, రాగనన, లక్ష్మన్న, మహిళా కాంగ్రెస్ నాయకురాలు రాధా, బజారన్న, బీచుపల్లి, యోహాన్, బజారన్న తదితరులు పాల్గొన్నారు.



విలేఖరుల సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎంపి మంద జగన్నాథం, పాల్గొన్న నాయకులు

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి..

**ఫిబ్రవరి 14 వరకు రోడ్డు భద్రత మాస ఉత్సవాలు**
**మహబూబ్‌నగర్ కలెక్టర్ జి. రవినాయక్**
**వారోత్సవాల గోడపత్రికల ఆవిష్కరణ**



వాల్ పోస్టర్లు విడుదల చేస్తున్న కలెక్టర్, ఆర్టీఓ అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో,జనవరి 23 ప్రభాతవార్త :** రోడ్డు ప్రమాదాలను నివారించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ జి.రవినాయక్ అన్నారు. ఈ నెల 15 నుండి ఫిబ్రవరి 14 వరకు నెల రోజులపాటు నిర్వహించనున్న జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల సందర్భంగా మంగళవారంఐడిఓసిలో ఆయన గోడ పత్రికను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రోడ్డు భద్రత అనేది అత్యంత ప్రాధాన్యమైనదని, ముఖ్యంగా రాష్ట్రంలో రహదారి సౌకర్యాలు బాగుండడం, మానవ తప్పిదాల వల్ల అనేక రోడ్డు ప్రమాదాలు సంభవిస్తున్నాయని, మానవ తప్పిదాల వల్లనే ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని అన్నారు. ఈరోడ్డు ప్రమాదాలలో 18నుండి45సంవత్సరాలలోపు ఉన్నవారు ఎక్కువగా చనిపోతున్నారని, దీనివల్ల కుటుంబానికి, సమాజానికి అతిపెద్ద నష్టం కలుగుతున్నదని, వీటిని నివారించాల్సినబాధ్యత సమాజంపై ఉందని అన్నారు. ముఖ్యంగా యుక్త వయసులో ఉన్న పిల్లలపై ఎక్కువ దృష్టి కేంద్రీకరించాలని, ఆటోలు, ట్రాలీలు, టాక్సీలు, ప్రైవేట్ వాహనాలలో ప్రజలు ప్రయాణించకుండా – మిగతా4లో..

## గాంధీ చౌక్ సబ్ పోస్టు ఆఫీస్‌ను మార్చవద్దు..

**తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు యం.ఏ.ఖాదర్ పాష**



**వనపర్తి టౌన్ జనవరి 23 ప్రభాతవార్త:** జిల్లా కేంద్రంలో గత 1969 నుంచి వనపర్తి గాంధీ చౌక్‌లో ఉన్న సబ్ పోస్టు ఆఫీస్ ను ఏర్పాటు చేసి వనపర్తి ప్రజలకు పోస్టల్ అందుబాటులో ఉండాలని అన్నారు. అన్ని సౌకర్యంలో బీద బడుగు బలహీన ప్రజలు చుట్టు పక్కల ఉన్న ముసలి వాళ్ల కూలీలు బిజినెస్ దారులు పాత వనపర్తి గాంధీ చౌక్ లో ప్రజలకు పోస్టల్ సౌకర్యం అందించాలని అన్నారు. అక్కడ ఉన్న సబ్ పోస్టు ఆఫీస్ ను అక్కడి నుంచి మార్చకూడదని తెలంగాణ జన సమితి పార్టీ జిల్లా అధ్యక్షులు ఖాదర్‌భాషా అన్నారు. అన్ని సౌకర్యాలతో ఉన్న ప్రజా పోస్టు ఆఫీస్ ను గాంధీ చౌక్‌లోనే ఉండాలని అన్నారు. ఎమ్మెల్యే తూడి మెగారెడ్డి కూడా ఫోన్లో ఐపిఈ లక్ష్మీ నరసింహతో మాట్లాడడం జరిగింది. అన్ని విధాలుగా ఎమ్మెల్యే ప్రజలకు అందుబాటులో ఉండే విధంగా చూస్తామని కూడా హామీ ఇవ్వడం జరిగింది.

## టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా నవీన్ రెడ్డి



**కొత్తకోట, జనవరి 23, ప్రభాతవార్త:** కొత్తకోట టౌన్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడుగా పట్టణ కేంద్రానికి చెందిన మొద్దు నవీన్ రెడ్డిని ఎంపిక చేశారు. మంగళవారం దేవరకద్ర నియోజకవర్గ కేంద్రంలో అందుకు సంబంధించిన నియామక పత్రాన్ని దేవరకద్ర ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి చేతుల మీదుగా నవీన్ రెడ్డి అందుకున్నారు. ముందుగా కార్యక్రమానికి హాజరైన ఏఐసీసీ కార్యదర్శి చల్ల వంశీ చందర్ రెడ్డి, ఎమ్మెల్యే మధుసూదన్ రెడ్డి లను శాలువతో ఘనంగా సన్మానించారు. నాకు ఈ అవకాశం కల్పించిన ఎమ్మెల్యేకు నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. పార్టీ బలోపేతానికి నా వంతు కృషి ఉంటుందని పార్టీ ఆదేశాలను అనుసరిస్తూ పని చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా కార్యదర్శి బోయేజ్, టౌన్ అధ్యక్షులు పోతనపల్లి శ్రీనివాసులు, మండల ప్రధాన కార్యదర్శి ఎల్లంపల్లి నరేందర్ రెడ్డి, ఎన్ఎస్‌యుఐ మండల ప్రెసిడెంట్ దిలీప్ రెడ్డి, శ్రీకర్, జై సూర్య, పవన్, సోషల్ మీడియా కార్తీక్ గౌడ్ విక్రమ్ తదితరులు పాల్గొన్నారు.

## వనపర్తి టిఎంరేస్ జి1 మైనార్టీ అమ్మాయిలు అడ్మిషన్లు..?

**వనపర్తి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త :** 2024,2025 విద్యా సంవత్సరానికి కావ. తరగతి అడ్మిషన్లు ప్రారంభం అయినవి కాబట్టి ప్రస్తుతం 4వ. తరగతి చదువుతున్న మైనార్టీ అమ్మాయిలు ఆరాహులు, మా పాఠశాలతో చేరడానికి మీ ఆధార్ కార్డు, ఫోటో, పోన్నంబరు తీసుకొని రాగలరు. 6,8 తరగతులు ముస్లిం అమ్మాయిలకు కొన్ని సీట్లు కలవు, త్వరపడండి. మంచి తరుణం మించిన దొరుకదు మైనార్టీ సీటు కాబట్టి మీరు మీ చుట్టుపక్కల మీకు తెలిసిన వారికి, మీ బంధువులకి సమాచారం తెలుపగలరు పేద విద్యార్థులకు వరం ఈ మన మైనార్టీ పాఠశాలలు కార్పోరేటు చదువులకు ధీటుగా ఏమాత్రం తీసిపోని విధంగా మీ పిల్లల భవిష్యత్తు ఇక్కడ తీర్చిదిద్దబడుతుంది. విద్యార్థులకు ఉచిత యూనిఫామ్స్, పాఠ్యపుస్తకాలు, నోట్బుక్స్, స్టేషఫోశిట్స్ మొదలైనవి సరఫరా చేయబడును. కాబట్టి ఈ అవకాశాన్ని జనవరి 18 నుండి ఫిబ్రవరి 6వ తేది వరకు సద్వినియోగం చేసుకోగలరని తెలియాపరుస్తున్నమ్.

## నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతి..

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త :** స్థానిక మక్తల్ పట్టణంలోని వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం చౌరస్తా దగ్గర నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127 జయంతిని పురస్కరించుకుని విశ్వహిందూ పరిషత్ భజరంగ్‌దళ్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కార్యక్రమానికి భారతీయ కిసాన్ సంఘ్ జిల్లా అధ్యక్షులు కావలి వెంకటేష్ హాజరై భారతదేశాన్ని పట్టిపీడిస్తున్న బ్రిటిష్ తెల్లదొరల నుండి విముక్తిని పొందాలంటే భారతదేశంలో ఉన్నటువంటి భారతీయులందరు మీ రక్తాన్ని ఇవ్వండి స్వాతంత్రం సాధించి ఇస్తాను అని గర్జించి ఆజాద్ హింద్ ఫౌజ్‌ను తయారు చేసి బ్రిటిష్ తెల్ల దొరలను గడగడలాడించిన మహనీయుడు సుభాష్ చంద్రబోస్ అన్నారు. కార్యక్రమంలో భారతీయ కిసాన్ సంఘ్ అధ్యక్షుడు కావలి వెంకటేష్, విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు సత్యనారాయణగౌడ్, పట్టణ అధ్యక్షులు భీమన్న, హనుమంతు, మల్లికార్జున్‌రావు, భజరంగ్‌దళ్ జిల్లా సహ ప్రముఖ్ రమేష్, ప్రఖండ సంయోజక్ పసుపుల భీమేష్, సహ సంయోజక్ రాహుల్, మండల ప్రముఖ్ నరేష్, పట్టణ ప్రముఖ్ మూర్తి, సహ ప్రముఖ్ మూర్తి, సహ ప్రముఖ్ రామాంజనేయులు, శ్రీను, అక్షయ్, అరుణ్, కావలి ప్రవీణ్, రంకుల ఆంజనేయులు, అశోక్, ఆనంద్, అంజి, బిజెవైఎం మంజునాథ్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నెలా బీపీ షుగర్ వారికి ఫాలో అప్ స్క్రీనింగ్ నిర్వహించాలి: సివిహెచ్ఓ డా.అబ్దుల్ వాసే

**అలంపూర్ జనవరి 23 ప్రభాతవార్త:** జోగు లాంబ గద్వాల జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మానవపాడు, క్యాతూర్ మరియు అలంపూర్ పలు సెంటర్ల యందు తనిఖీలు చేశారు. ఎన్‌సిడి కార్నర్ లను కూడా పరిశీలించారు. హెచ్‌డబ్లూసి ఉండవెల్లిని సందర్శించిన సివిహెచ్ఓ అబ్దుల్ వాసి, ప్రోగ్రాం ఆఫీసర్ డా. రాజు, బీపీ షుగర్ యొక్క ఫాలోప్ ను తనిఖీ చేశారు. ముఖ్యంగా యంఎల్‌హెచ్‌పి వారు బీపీ షుగర్ ఫాలో అప్ ఎలా చేస్తున్నారు. అని దానిపై ప్రత్యేకంగా పరిశీలించారు. ప్రతినెలా పదవ తారీకులోపు ఆన్‌లైన్ చేసి మందులు పంపిణీ చేయాలని తెలిపారు. అండ్ వెల్నెస్ సెంటర్ నందు యంఎల్‌హెచ్‌పి సిబ్బంది మాత్రమే ఫాలో అప్ చేయాలని లేని చోట ఏఎన్ఎంలు పూర్తి బాధ్యతతో పనిచేయాలని తెలిపారు. ప్రతి నెల బిపి షుగర్ ఉన్నవారికి పరీక్షలు నిర్వహించి ఆన్‌లైన్‌లో నమోదు చేసి మందులు ఇచ్చిన తర్వాత ఆఫ్‌లైన్ రికార్డు నందు ఎంటర్ చేయాలని తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా ప్రోగ్రామ్ కోఆర్డినేటర్స్ శ్యాంసుందర్, మక్బూద్, యంఎల్‌హెచ్‌పి సంధ్య, ఏఎన్ఎం వినోదిని, ఆశా కార్యకర్తలు, తదితరులు ఉన్నారు.



## నేతాజీ పోరాటం ఆదర్శం..

**సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్**

**జడ్చర్ల, జనవరి 23 ప్రభాతవార్త :** నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవిత చరిత్ర పోరాటాన్ని యువతరం ఆదర్శంగా తీసుకోవాలని సంగీత నాటక అకాడమి మాజీ చైర్మన్ బాద్మి శివకుమార్ అన్నారు. జడ్చర్ల పట్టణంలో నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో 127వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. అనంతరం జడ్పీ వైస్ ఛైర్మన్ కొడుగల్ యాదయ్యతో కలిసి విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. యువజన సంఘం కార్యదర్శి రవిశంకర్, ధ్వజారోహణ కార్యక్రమం ప్రారంభించారు. కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు గుండప్ప జీవన్, కౌన్సిలర్ రమేష్, లత, రామ్మోహన్, నరసింహ, దత్తుకుమార్, జయప్రకాష్, గణేష్, గుండప్ప శ్రీనివాస్, ప్రవీణ్, సూరిశెట్టి, పవన్, గోనెల రాధాకృష్ణ, రంగ శ్రీనివాస్, ఆగిరి లక్ష్మయ్య, జగదీశ్వర్, శంకర్, స్కూల్ విద్యార్థులు పాల్గొన్నారు.



## మార్కెట్ ఛైర్మన్ రేస్‌లో కొత్త చిన్న జంగిరెడ్డి..



**ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త :** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటి ఛైర్మన్ రేసులో మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొత్త చిన్న జంగిరెడ్డి పేరు పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. సుదీర్ఘకాలం పాటు కాంగ్రెస్ పార్టీకి అన్ని విధాలుగా అండదండలు అందించారు. అధిష్టానం పిలుపు మేరకు పార్టీ ఏ కార్యక్రమాన్ని ఇచ్చినా దాన్ని విజయవంతంగా అమలు చేసేందుకు తనవంతు కృషి చేశారు. ఇటీవల జరిగిన సాధారణ ఎన్నికల్లో అచ్చంపేట ఎమ్మెల్యే డా. చిక్కుడు వంశీకృష్ణ గెలుపు కోసం అహర్నిశలు కృషి చేశారు. అచ్చంపేట నియోజకవర్గంలోని అమ్రాబాద్, లింగాల, బల్మూరు, వంగూరు, ఉప్పునుంతల మండలాల నుంచి సీనియర్ నాయకులు మార్కెట్ ఛైర్మన్ పదవిని ఆశిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ అధిష్టానం సామాజిక సమీకరణలో భాగంగా ఎస్సీ, ఎస్టీ, బిసి అభ్యర్థులతో పాటు ఓసి సామాజిక వర్గాల నుంచి సమర్థవంతమైన వారిని ఎంపిక చేసేందుకు పలువురు పేర్లను పరిశీలిస్తున్నారు. రాజకీయ అవినీతికి దూరంగా రైతు సమస్యల పట్ల అవగాహన కలిగిన నాయకులను ఎంపిక చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. గతంలో ఉప్పునుంతల మండలం నుంచి అనేక మంది ఈ పదవులు అలంకరించారు. ఇప్పటికే చాలామంది ఆశావహులు తమ పేర్లను పరిశీలించాల్సిందిగా అధిష్టానం వద్ద మొరపెట్టుకుంటున్నారు. గతంలో మాదిరి కాకుండా ఈసారి అధిష్టానం ఆచితూచి వ్యవహరిస్తూ అందరికి నచ్చిన వ్యక్తిని ఎంపిక చేసేందుకు సమిష్టి నిర్ణయం వైపు అడుగులు పడుతున్నట్లు తెలుస్తోంది.

# మహిళల, బాలికల భద్రతకు భరోసానిస్తున్న భరోసా కేంద్రం..

## పోక్సో, అత్యాచార బాధితులకు అన్ని రకాల సేవలు:జిల్లా ఎస్పీ రక్షిత కె మూర్తి

**వనపర్తిటౌన్ జనవరి 23 ప్రభాతవార్త:** వనపర్తి జిల్లాలో నూతనంగా ప్రారంభోత్సవానికి సిద్ధంగా ఉన్న భరోసా కేంద్రాన్ని వనపర్తి జిల్లా ఎస్పీ సందర్శించడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీమాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో మహిళల, బాలికల భద్రతకు రక్షణ నివ్వాలనే ఉద్దేశ్యంతో వనపర్తిలో భరోసా కేంద్రాన్ని త్వరలో ప్రారంభించడం జరుగుతుందన్నారు. పోక్సో, అత్యాచార బాధితులకు అన్నిరకాల సేవలు ఒకే గొడుగు కింద అందించాలనే ఉద్దేశ్యంతో జిల్లాలో భరోసా కేంద్రాన్ని ప్రారంభించడం జరుగుతుందన్నారు. పోక్సో చట్టం, అత్యాచార కేసులలోని బాధితులలో భయాన్ని తొలగించి , కొండంత ధైర్యాన్ని నింపుతూ, తమ సమస్యను నిర్భయంగా తెలియజేసే విధంగా, ప్రశాంతమైన వాతావరణాన్ని ఏర్పాటు చేసి వారికి భరోసా కల్పిస్తూ సహయసహకారాలు అందించడమే ప్రధాన ఉద్దేశ్యంతో ఈ భరోసా కేంద్రం పని చేస్తుందన్నారు. పోక్సో, అత్యాచార చట్టం కింద నమోదైన కేసులలో బాధిత మహిళ బాలికను మహిళా పోలీసు అధికారిచే భరోసా కేంద్రానికి పంపించిన తదుపరి బాధితులు వారి పూర్తి వివరాలను తెలియజేసిన తరువాత భరోసా సిబ్బంది వారికి ఒక క్రమసంఖ్యను కేటాయిస్తారు. అనంతరం భరోసా కేంద్రానికి చెందిన సైకాలజిస్టు లైంగిక దాడికి గురైన బాధితులకు వారి కుటుంబ సభ్యులకు జరిగిన అన్యాయాన్ని గురించి తెలుసుకుని వారిలో మనోధైర్యాన్ని పెంపోందించే విధంగా కౌన్సిలింగ్ నిర్వహించడం జరుగుతుంది. ముఖ్యంగా బాధితులు తరుచుగా పోలీసు స్టేషన్‌కు వెల్లవలసిన అవసరం లేకుండా భరోసా కేంద్రంలోనే స్నేహపూర్వకమైన వాతావరణంలో నిపుణులైన అధికారులచే బాధితులలైన మహిళల, బాలికల యొక్క వాంగ్మూలంను నమోదు చేయడం జరుగుతుంది. అదే విధంగా బాధితులకు చట్టపరమైన ప్రక్రియను సులభతరం చేయడంతో పాటు బాధితులకు తగు న్యాయం జరిగేవరకు న్యాయపరమైన సహయం అందించేందుకు ఉంటారు. లైంగిక హింసకు గురైన బాధితులకు అత్యవసరమైన వైద్య సహయం, సాక్ష్యాదారాల సేకరణ కొరకు అర్హులైన మహిళా సహయక సిబ్బంది భరోసా కేంద్రంలో అందుబాటులో ఉంటారు. ఈ భరోసా కేంద్రం ద్వారా బాధితులకు వైద్య, న్యాయపరమైన సహయం మాత్రమే కాకుండా అన్ని విధాల సహయ సహకారాలు అందించాలనే ఉద్దేశంతో భరోసా కేంద్రం అధికారులు సిబ్బంది ప్రత్యేక సమావేశంలో చర్చించుకోవడం జరుగుతుందని అన్నారు.



భరోసా కేంద్రం అధికారులు మరియు సిబ్బంది ప్రత్యేక సమావేశంలో పాల్గొన్న జిల్లా ఎస్పీ రక్షిత కె. మూర్తి

# విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విద్యనభ్యసించాలి..

## - డీఈఓ రవీందర్ -3 పాఠశాలల అకస్మిక తనఖీలు

**దేవరకద్ర, జనవరి 23, ప్రభాతవార్త:** విద్యార్థులు ప్రణాళికబద్ధంగా విద్యనభ్యసించాలని డీఈఓ రవీందర్ సూచించారు. అప్పంపల్లి, పేరూర్, కౌకుంట్ల ఉన్నత పాఠశాలలను మంగళవారం డీఈఓ రవీందర్ అకస్మికంగా తనఖీలు చేశారు. ఈ సందర్బంగా ఆయా పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులనుద్దేశించి డీఈఓ మాట్లాడి పలు సూచనలు, సలహాలను అందజేశారు. ఇంతవరకు ఈ పాఠశాలలకు మంచి గుర్తింపు ఉందన్నారు. ఆ పేరును అలాగే నిలబెట్టుకోవాలన్నారు. దీనికి గాను ఉపాధ్యాయులు, విద్యార్థులు బాగా కృషిచేయాలన్నారు. విద్యార్థులు చదివిన దానిని అలాగే గుర్తుంచుకొని వార్షిక పరిక్షలు బాగా రాసి మంచి గ్రేడును సాదించి పాఠశాలల పేరును నిలబెట్టాలన్నారు. పరిక్షలపై పట్టు సాదించేందుకు విద్యార్థులకోసం జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా స్టడీ మెటేరియల్‌ను రూపొందించందన్నారు. దానిని విద్యార్థులు ఉపయోగించుకొని పరిక్షలపై అవగాహన పెంచుకోవాలన్నారు. పదవతరగతిలో సాదించిన మార్కుల ఆధారంగానే విద్యార్థులకు అనేక అవకాశాలు ఉంటాయన్నారు. కష్టపడి చదివితే తప్పకుండా అనుకొన్న లక్ష్యాలను చేరుకోవచ్చున్నారు. ఈ సందర్భంగా ఆయాపాఠశాలలో తరగతిగదులకు డీఈఓ స్వయంగావెళ్ళి విద్యార్థులను సామర్థ్యాలను పరిశీలించారు. విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. అలాగే ఆయాపాఠశాలలో ఉపాధ్యాయులతో ప్రత్యేకసమీక్షసమావేశాలను నిర్వహించారు. పదవ తరగతి ఉత్తీర్ణత శాతాన్ని పెంపొందించేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషిచేయాల్సిన అవసరం ఎంతైన ఉందన్నారు. డీఈఓ వెంట సీఎంఓ బాలుయాదవ్ ఉన్నారు. ఈ కార్యక్రమంలో ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు రవిశంకర్, సుమన్‌మహారాజ్. పద్మలతో పాటు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.





అప్పంపల్లిలో డీఈఓకు పుష్పగుచ్చాన్ని అందజేస్తున్న విద్యార్థిని

## నూతన గ్రామ పంచాయితీ భవనాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ



**అలంపూర్ జనవరి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని కలుకుంట్ల గ్రామంలో నూతనంగా గ్రామపంచాయితీ భవనాన్ని మంగళవారం ఎమ్మెల్యే విజయుడు, ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం గ్రామ సర్పంచు ఆత్మలింగారెడ్డి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే, విజయుడు ఎమ్మెల్సీ చల్లా మాట్లాడుతూ గ్రామాభివృద్ధికి అందరు తోడ్పాడాలని అందరి సమన్వయంతో అభివృద్ధి చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ అశోక్ రెడ్డి, సింగిల్ విండో అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అంజనేయ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

# దేశంలోని ప్రజాపంథాతో పాటు మూడు విప్లవ పార్టీలు విలీనం..

## ఆల్ ఇండియా విప్లవ పార్టీగా సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ ఆవిర్భావం

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త :** దేశంలోని ప్రజాపంథాతో పాటు మూడు విప్లవ పార్టీలు విలీనం ఆల్ ఇండియా విప్లవ పార్టీగా సిపిఐ (ఎంఎల్) మాస్‌లైన్ ఆవిర్భావం అని సిపిఐ(ఎంఎల్) మాస్ లైన్ ప్రజా పంథా జిల్లా కార్యదర్శి బి. రాము అన్నారు. నారాయణపేట జిల్లాలోని భగత్‌సింగ్ నగర్‌లోని సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సిపిఐ (ఎంఎల్) ప్రజాపంథా, పిసిసి సిపిఐ (ఎంఎల్), సిపిఐ(ఎం.ఎల్) రివల్యూషనరీ ఇన్నియేటివ్ మూడు పార్టీలు కలిసి ఒకే పార్టీగా ఆవిర్భవిస్తున్న సమయంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ పార్టీ ఆల్ ఇండియా యూనిటీ కాన్ఫరెన్స్ 2024 మార్చి 3,4,5 తేదీలలో ఖమ్మంలో జరపాలని ఈ పార్టీల యూనిటీ కాన్ఫరెన్స్ ఆర్గనైజింగ్ కమిటి నిర్ణయించింది. మార్చి 3వ తేదీన వేలాది మందితో (ఎంఎల్) మాస్‌లైన్ పార్టీకి సెంట్రల్ ఆర్గాన్ (పత్రిక) పేరును కూడా మాస్‌లైన్ గా ఉండాలని ఈ పార్టీల ఆర్గనైజింగ్ కమిటి ఏకగ్రీవంగా నిర్ణయించింది అన్నారు. దేశంలో సోషలిస్టు వ్యవస్థ స్థాపన కోసం ఐక్య పార్టీ పోరాడుతుంది. ఈ వెలుగులో ఇతర విప్లవ శక్తులను కలుపుకుని బలమైన విప్లవోద్యమ నిర్మాణానికి, దేశంలో బలమైన విప్లవ పార్టీ నిర్మాణం కోసం కృషి చేస్తుందన్నారు. సమావేశంలో సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి కె. కాశీనాథ్, సలీమ్, జిల్లా నాయకులు యాదగిరి, కిరణ్, నాయకులు చెన్నారెడ్డి, ప్రశాంత్, బి. నరసింహ, కెంచె నారాయణ, అంజి, చెన్నప్ప, వెంకట్‌రాములు, సాదిక్, రాములు, సాయికుమార్, సలీం, బాలు, గౌస్ తదితరులు పాల్గొన్నారు.





మాట్లాడుతున్న ప్రజాపంథా జిల్లా కార్యదర్శి బి. రాము

## రూ.9549 ధర పలికిన కందులు..

**దేవరకద్ర, జనవరి 23 ప్రభాతవార్త:** దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డుకు మంగళవారం రైతులు 6 కింటాళ్ళ కందులను విక్రయానికి తీసుకవచ్చారు. వీటికి అత్యధికంగా కింటాల్‌కు రూ. 9549 ధర పలికింది. అతి తక్కువగా కూడ అంతే ధర పలికినట్లు మార్కెట్ అధికారులు తెలిపారు.

## ఢిల్లిలో రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా డాక్టర్ మల్లు రవి కలిసిన : సతీష్ యాదవ్

**వనపర్తి టౌన్, జనవరి 23, ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధిగా పీసీసీ సీనియర్ ఉపాధ్యక్షులు, మాజీ ఎంపీ, డాక్టర్ మల్లు రవి నియమించినందున సందర్భంగా, శివకుమార్, శ్రీనివాసులు సాగర్, రాములు, చందు తదితరులు కలిసి హైదరాబాద్ వారి ఇంట్లో ఘనంగా సన్మానించడం జరిగింది.



# కమిటీ పేరుతో కాలయాపన చేస్తున్న బిజెపి ప్రభుత్వం..

**చిత్తశుద్ధి ఉంటే ఎస్సీ వర్గీకరణ బిల్లు పార్లమెంటు సమావేశంలో ప్రవేశపెట్టండి**

**మాదిగ జాయింట్ యాక్షన్ కమిటీ వనపర్తి జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్ డిమాండ్.**



**కొత్తకోట, జనవరి 23, ప్రభాతవార్త :** ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశ పెట్టకుండా కేంద్ర ప్రభుత్వం కమిటీ పేరుతో కాలయాపన చేస్తుందని మాదిగ జాయింట్ యాక్షన్ కమిటీ వనపర్తి జిల్లా అధ్యక్షులు జనంపల్లి కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం కొత్తకోట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ 9 సంవత్సరాలుగా బిజెపి ప్రభుత్వం వర్గీకరణకు కట్టుబడి ఉందని మొన్న జరిగిన అసెంబ్లీ ఎన్నికలలో మాదిగల ఓట్ల కోసం సికింద్రాబాద్ పరేడ్ గ్రౌండ్లో జరిగిన మాదిగల విశ్వరూప మహాసభ ద్వారా ఎస్సీ వర్గీకరణ పేరుతో కమిటీ ఏర్పాటు చేస్తామని చెప్పడం విడ్డురంగా ఉందని అన్నారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని బిజెపి ప్రభుత్వం మాదిగలను మళ్లీ మోసం చేయడానికి కమిటీ ఏర్పాటు చేస్తున్నట్లు బిజెపి ప్రభుత్వం పావులు కదుపుతోందని మండిపడ్డారు. చిత్తశుద్ది ఉంటే పార్లమెంట్ సమావేశాల్లో సంఖ్యబలం ఉన్న బిజెపి ప్రభుత్వం రాబోయే పార్లమెంట్ సమావేశాల్లో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదించాలని డిమాండ్ చేశారు. లేనియెడల రాబోయే పార్లమెంట్ ఎన్నికలలో ఎస్సి మాదిగ ఉపకులాలు ఓటు బ్యాంకుతో తగిన బుద్ది చెప్పాలని కోరారు.

## కలెక్టర్ కలిసిన గట్టు ఎంపీపీ

**ధరూర్ జనవరి 23 ప్రభాతవార్త:** జిల్లా కలెక్టర్ బి.ఎం. సంతోష్ ను కలిసిన ఎంపీపీ విజయ్ కుమార్ గట్టు మండలం విద్యా ప్రమాణాలు పెంచుటలో భాగంగా వివిధ పాఠశాలలో టీచర్ల కొరత మరియు నాన్ టీచింగ్ స్టాఫ్ గురించి తల్లి దండ్రులు విద్యార్థులను సక్రమంగా పాఠశాల పంపే విధంగా గ్రామాల్లో తీసుకోవలసిన చర్యల గురించి మండలంలోని రోడ్ల స్థితిగతులపై చర్చించి వినతి పత్రం ఇచ్చిన ఎంపీపీ సానుకూలంగా స్పందించిన కలెక్టర్ .



# బాలల హక్కుల పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత...

**వనపర్తిటౌన్, జనవరి 23, ప్రభాత వార్త :** వనపర్తి పట్టణం : త్రివేణి జూనియర్ కళాశాలలో బాలలహక్కులు వారియొక్క రక్షణచట్టాలపై అవగాహన కార్యక్రమంలో సురేందర్ చైల్డ్ ప్రొటెక్షన్ ఆఫీసర్ మాట్లాడుతూ బాల బాలికలు తప్పనిసరిగా చదువుకోవాలని వారి యొక్క చదువుకు ఎలాంటి ఆటంకాలు లేకుండా తల్లిదండ్రులు చూసుకోవాలని కోరారు. అదే విధంగా మధ్యలో బడి మానేసి బడి బయట ఉన్న విద్యార్థులను గుర్తించి వారిని తిరిగి పాఠశాలలకు వెళ్లే విధంగా చూడాలని అలాంటివారు ఎవరైనా ఉంటే చైల్డ్ హెల్ప్ లైన్ 1098 ఉచిత నెంబర్‌కు కాల్ చేసి సమాచారం ఇవ్వవలసిందిగా తెలిపారు. అదేవిధంగా 18 సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను పనిలో పెట్టుకున్నట్లయితే వారు చట్ట ప్రకారం చర్యలకు గురి అవుతారు అదేవిధంగా 18 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అమ్మాయికి 21 సంవత్సరాల కంటే తక్కువ వయసు ఉన్న అబ్బాయికి పెండ్లి చేసిన వారి పై బాల్య వివాహ చట్టం ప్రకారం పెండ్లి జరి పించిన వారి పై చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ యొక్క కార్యక్రమంలో రాజేష్ కుమార్ చైల్డ్ హెల్ప్ లైన్ కౌన్సిలర్ నరేందర్ ఐసిపిఎస్ సోషల్ వర్కర్ రవిరాజ్ చైల్డ్ హెల్ప్ లైన్ కేస్ వర్కర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



బాలల హక్కులు రక్షణ చట్టాల పై అవగాహన కలిపిస్తున్న సోషల్ వర్కర్ రవిరాజ్, కౌన్సిలర్ నరేందర్

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



ప్రాథమిక బాలుర పాఠశాలలో నేతాజీ జయంతి వేడుకలు



**ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త :** స్వాతంత్ర సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలు మంగళవారం ఘనంగా జరుపుకున్నారు. మండలకేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమిక బాలుర పాఠశాలలో నేతాజీ సుభాష్‌చంద్రబోస్ జయంతివేడుకలు ఘనంగా జరుపుకున్నారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం లక్ష్మీనారాయణ, బాలమణి, వెంకటేష్, పద్మ, విద్యార్థులు పాల్గొన్నారు.

**బాలికల పాఠశాలలో...** మండలకేంద్రమైన ఉప్పునుంతల ప్రాథమికబాలికల పాఠశాలలో మంగళవారం నేతాజీసుభాష్ చంద్రబోస్ 127వజయంతి వేడుకలు ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో భాగంగా స్వాతంత్ర సమరయోధుడు, భారతస్వాతంత్రంకోసం చేసిన మహనీయులని, విద్యార్థులకు వివరించారు. అంతకుముందు ఆయన చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఆ పాఠశాల హెచ్ఎం కట్టనరసింహారెడ్డి, ఉపాధ్యాయులు వెంకటలక్ష్మి, రామ చంద్రారెడ్డి, శేఖర్ ముదిరాజ్, విద్యార్థులు పాల్గొన్నారు.

# సినీ దర్శకుడు త్రివిక్రమ్ దిష్టిబొమ్మ దగ్ధం..

**మక్తల్, జనవరి 23 ప్రభాతవార్త :** గుంటూరు కారం సినిమాలో విలన్‌లకు ప్రపంచ మేధావులైన కారల్ మార్క్స్, లెనిన్‌ల పేర్లు పెట్టడాన్ని నిరసిస్తూ పిడిఎస్‌యు, పివైఎల్, పిఒడబ్ల్యు ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో సినీ దర్శకుడు త్రివిక్రమ్ దిష్టిబొమ్మ దగ్ధం చశారు. ఈ కార్యక్రమానికి పివైఎల్ జిల్లా ఉపాధ్యక్షులు సిద్దు అధ్యక్షత వహించగా పివైఎల్ జిల్లాఅధ్యక్షులు ఈశ్వర్, పిఒడబ్ల్యు జిల్లా అధ్యక్షులు శారద, పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి అజయ్ పాల్గొని ప్రసంగిస్తూ లాభార్జన ధ్యేయంగా సినిమాలను తీస్తున్న త్రివిక్రమ్ ఈ సమాజానికి ఎలాంటి సందేశం ఇవ్వాలనుకుంటున్నారు తెలపాలని అన్నారు. కారల్‌మార్క్స్ ప్రపంచతత్వవేత్తల్లో ఆయన ఒకరు మార్క్స్‌ను మించిన తత్వవేత్తలు ఇంకా ఎవరు రాలేదు. సమాజంలో అనేకరుగ్మతలకు సమాధానం చెప్పినటువంటి మహనీయులు, సమాజాన్ని పట్టి పీడిస్తున్న ఆకలి, నిరుద్యోగం, హత్యలు, మానభంగాలు లాంటి అనేకసమస్యలు పరిష్కారం చూపించినటువంటి గొప్పసిద్ధాంతకర్త అన్నారు. రష్యా దేశాన్ని జారు చక్రవర్తినుండి కాపాడి ప్రజలరాజ్యాన్ని నిర్మాణం చేసినటువంటి నాయకుడు, మార్గదర్శకుడు, సామ్రాజ్యవాద దేశాల పెత్తనం తమ దేశంమీద ఉండకూడదని పోరాటంచేసిన ఉద్యమనాయకుడు కామ్రేడ్ లెనిన్ అలాంటి మహోన్నత నాయకుల పేర్లు గుంటూరు కారం సినిమాలో రౌడీల పేర్లుగా చీత్రీకరించడం దారుణమన్నారు. వెంటనే ఆపేర్లను తొలగించాలని డిమాండ్ చేశారు. సినీ దర్శకుడు త్రివిక్రమ్‌పై కేసు నమోదు చేసి చర్యలు తీసుకోవాలని కోరారు. సినిమా లాభాలకోసం తమఇష్టం ఉన్నట్లు వ్యవహరిస్తే తగినమూల్యం చెల్లించాల్సి వస్తుందని హెచ్చరించారు. కార్యక్రమంలో పిడిఎస్‌యు, పివైఎల్, పిఒడబ్ల్యు మహాదేవి, సావిత్రమ్మ, ఆనంద్, అజయ్, కళ్యాణం రాజు తదితరులు పాల్గొన్నారు.



## మల్లురవిని కలిసిన కొత్తకోట సిద్ధార్థరెడ్డి

**నారాయణపేట ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త :** రాష్ట్ర ప్రభుత్వ ప్రతినిధిగా నియమించబడ్డ డా. మల్లురవిని మంగళవారం కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు కొత్తకోట సిద్ధార్థరెడ్డి కలిసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా మొత్తం నియోజకవర్గానికి సంబంధించిన పలు విషయాలను వారితో చర్చించినట్లు వారు తెలిపారు. కొత్తకోట సిద్ధార్థరెడ్డి మాజీ ఎమ్మెల్యేలు అయిన సీతాదయాకర్‌రెడ్డి, దయాకర్‌రెడ్డి పెద్ద కుమారుడు వీరు గతంలో టిడిపి పార్టీలో ఉంటూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని ఒక వెలుగు వెలిగిన దయాకర్‌రెడ్డి కుమారుడు ఈ నియోజకవర్గంలో కావలసిన అభివృద్ధి పనులపై వారితో చర్చించినట్లు వారు దానికి సానుకూలంగా స్పందించినట్లు వారు ఒక ప్రకటనలో తెలిపారు.



**శాంతి భద్రతలకు విఘాతం కలిగేలా సోషల్ మీడియాలో**

## ప్రచారం చేస్తే కఠిన చర్యలు :ఎస్పీ

మొదటి పేజీ తరువాయి భాగం..

ప్రకారం చర్యలుతీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. సోషల్ మీడియాలో వచ్చే వార్తలను ప్రజలు నమ్మరాదని సూచించారు. అల్లర్లుజరగకుండా బందోబస్తు ఏర్పాటుచేసినట్లు పేర్కొన్నారు. శాంతిభద్రతల విఘాతంకలిగేలా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై అడ్మిన్‌లపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అన్నిమతాలవారు సోదరభావం కలిగి ఉండాలని, కుల మతాలకతీతంగా పండగలు జరుపుకో వాలని అన్నారు.

# పిల్లల భవిష్యత్తును తీర్చిదిద్దేది విద్యయే

**■పదో తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించాలి : ఎంపీపీ విజయ్ కుమార్, ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్‌రెడ్డి**



**ధరూర్ జనవరి 23 ప్రభాతవార్త:** గట్టు మండలంలోని అన్ని ప్రభుత్వ ఉన్నత పాఠశాలల్లో 10వ తరగతి చదువుతున్న విద్యార్థుల 100 శాతం ఉత్తీర్ణత సాధించడం కోసం గట్టు ఎంపీపీ విజయ్‌కుమార్ ఒక వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనికి విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముఖాముచ చర్చ అనే కార్యక్రమంను ఎంచుకున్నారు. ఇందులో భాగంగా నేడు ఆలూరు ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి చదువుతున్న విద్యార్థులు వారి తల్లిదండ్రులతో ముఖాముచ చర్చలో విజయ్‌కుమార్ పాల్గొన్నారు. మండలంలోని పదవ తరగతి విద్యార్థులు 100 శాతం ఉత్తీర్ణత సాధించేలా ప్రతి ఒక్క విద్యార్థితల్లిదండ్రులు, ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. ప్రతి విద్యార్థికి ఎగ్జామినేషన్ కిట్‌ను తన సొంత ఖర్చులతో అందజేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి గట్టు మండలంలో విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎంపీపీని అభినందించారు. ఈ ప్రత్యేక కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు, ఎంపీటీసీ ప్రజాప్రతినిధులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ సలహాలు సూచనలు చేశారు. ఉపసర్పంచు వీరేశ్ బసాపురం, తుమ్మల చెరువు గ్రామాల విద్యార్థుల ప్రయాణం కొరకు 2 సైకిళ్లు వితరణ చేస్తా అన్నారు. ఎం.వి.ఫౌండేషన్ వెంకట్ రెడ్డి మాట్లాడుతూ మీ ఎంపీపీ విజయ్ కుమార్ విద్యా అభివృద్ధి కోసం ఇంతగా కృషి చేయడం అనేది అభినందించిన తగిన విషయమని అన్నారు. నేను ఇక్కడ విద్యార్థుల సమస్యలను పరిష్కరిచండానికి నా వంతుగా ఈ పాఠశాలకు చుట్టు పక్కన గ్రామాలనుంచి వచ్చే విద్యార్థులకు సైకిళ్లు పంపిణీ కోసం కృషి చేస్తామన్నారు. మీ తల్లిదండ్రులు మిమ్మల్ని పాఠశాలకు పంపడానికి ప్రతిరోజు ఎంత శ్రమ చేస్తున్నారు. ఒక్కసారి ఆలోచించి మీరు పాఠశాలకు వచ్చిన విషయాన్ని గుర్తించి చక్కగా చదువుకుని గొప్ప స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. నో హలిడే నో రిలాక్స్ కాంప్రమేజ్ అంటూ మీ తల్లిదండ్రులు మమ్మల్ని బడికి పంపిస్తున్నారని అన్నారు. అమ్మ చదువుకోలేదు. అమ్మమ్మ చదువుకోలేదు, వాళ్ల అమ్మమ్మ చదువుకోలేదు అయినా మనల్ని పాఠశాలకు పంపిస్తున్నారు. ఇది చాలు మన చదువు పట్ల మన తల్లిదండ్రులు తీసుకున్నా శ్రద్ధ ఏందో అని అన్నారు. వాళ్ల బాధ్యతలు వాళ్లు సక్రమంగా నిర్వర్తించారు. ఇక మిగిలింది మన బాధ్యత మాత్రమే అని విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. అందుకే ప్రతి ఒక్కరు బాగా చదువుకోని పదవ తరగతిలో 10/10 జీపీఏ పాయింట్ సాధించాలని తెలిపారు. ఎంపీపీ విజయ్‌కుమార్ మాట్లాడుతూ గట్టు మండలంలోని విద్యాభివృద్ధి కోసం గ్రామాల్లో సర్వేలు చేయించి బడి బయట పిల్లలను బడిలో చేర్పించే కార్యక్రమం భుజానికి ఎత్తుకొని ఆయా గ్రామాల్లో వాలంటీర్లు ఏర్పాటు చేసి విద్యాభివృద్ధికి కృషి చేస్తున్న ఎం.వి.



ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ ఒడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. మండలంలోని ప్రభుత్వ పాఠశాలలోని పదవ తరగతి చదువుతున్న విద్యార్థులు 10/10 జిపిఏ పాయింట్లు సాధించాలని కోరారు అలా 10/10 జిపిఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు 5016 నగదు పారితోషికం ఇస్తామని వారిలో ఉత్సాహం నింపారు. ఈ ముఖాముచ కార్యక్రమం యొక్క వాస్తవ ఉద్దేశం పదవ తరగతి ఉత్తీర్ణత సాధించడమే కాకుండా భవిష్యత్తులో ఉన్నత చదువులు రూపుదిద్దుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ కొండారెడ్డి, ఎంవి ఫౌండేషన్ జాతీయ కోఆర్డినేటర్ వెంకట్ రెడ్డి, ఎంపీటీసీ ఆనంద్‌గౌడ్, ఐసిపిఎస్ అధికారిణిలక్ష్మి,ఎంవిఎఫ్ ఫౌండేషన్ ప్రతినిధి సాయి కుమార్, ఉపసర్పంచు వీరేశ్, మేస్త్రి తిమ్మప్ప, ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ పాఠశాలప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, పంచాయితీ కార్యదర్శి తిమ్మన్‌గౌడ్, మాజీ సర్పంచునర్సన్‌గౌడ్, డీలర్ తిమ్మప్ప, కుమ్మరి రాముడు, సోములా నాయక్, గోపాల్, బాలు నాయక్, విద్యార్థులు వారి తల్లిదండ్రులు తదితరులు ఉన్నారు.

## కన్నుల పండువగా శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం



అయోధ్యలో మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్‌రెడ్డి దంపతులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** శ్రీరాముని ప్రాణ ప్రతిష్ట మహోత్సవం అయోధ్యలో సోమవారం కన్నుల పండువగా వైభవోపేతంగా నిర్వహించారు. శ్రీరాముడి ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్ధన్ రెడ్డి, వారి సతీమణి మర్రి జమునలు పాల్గొని ప్రత్యేకపూజాకార్యక్రమాల్లో పాల్గొన్నారు. అయోధ్యదేవాలయ ప్రాంగణంలో కూర్చొని శ్రీరామ నామం (రామకోటి)ని మర్రి జనార్ధన్‌రెడ్డి రాశారు. రామకోటిఅనంతరం అయోధ్యలో సమర్పించనున్నట్లు ఆయన పేర్కొన్నారు.

## పేదలకు సహాయం చేయడమే సేవా బృందం లక్ష్యం



పేదలకు బట్టలు పంపిణీ చేస్తున్న దృశ్యం

**కల్వకుర్తి, జనవరి 23, ప్రభాతవార్త:** కల్వకుర్తి పట్టణానికి చెందిన స్వామి వివేకానంద సేవా బృందం ఆధ్వర్యంలో పాత బట్టల సేకరణ కార్యక్రమం ప్రారంభమైంది. పట్టణానికి చెందిన ఓ పాత్రికేయుడు సమాచారంతో తన ఇంట్లో ఉన్న ఒక సంచి పాత బట్టలను సేకరించి వాటిని పట్టణంలో నివసిస్తున్న పేద ప్రజలకు అందించారు. పాత బట్టలు అనవసరంగా పారేయకుండా మాకు ఇస్తే వాటిని అవసరమైన పేదలకు అందిస్తామన్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు శివకుమార్, ఉపాధ్యక్షులు మనీష్, సభ్యులు చింటూ, నర్సింహ్మ తదితరులు ఉన్నారు.

## పదిలో ఉత్తమ ఫలితాలు సాధించాలి

**జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు**



**ఉప్పునుంతల, జనవరి 23 ప్రభాతవార్త:** పదవ తరగతి పరీక్షల్లో 100 శాతం ఉత్తీర్ణత సాధించాలని నాగర్‌కర్నూల్ జిల్లా విద్యాశాఖ అధికారి గోవిందరాజులు విద్యార్థినిలకు సూచించారు. మంగళవారం సాయంత్రం మండల కేంద్రంలోని కెజిబివి విద్యాలయాన్ని ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈసందర్భంగా విద్యార్థినిలకు పలు సూచనలు అందించారు. అదేవిధంగా మెను పాటించాలని పాఠశాల ప్రత్యేక అధికారికి సూచించారు. జిల్లా విద్యాఆఖ అధికారిగోవిందరాజులతో పాటుజిల్లా సైన్స్ అధికారి కృష్ణారెడ్డి, వెంకటేశ్వర్లుశెట్టి, పాఠశాల ప్రత్యేక అధికారిని సైదా, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణ



**బిజినేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** అయోధ్యలో శ్రీరాముని గర్భగుడిలో బాలరాముడి ప్రాణ ప్రతిష్టతో ఎక్కడ చూసినా గ్రామాలన్ని ఆధ్యాత్మిక శోభతో కనువిందు చేశాయి. ఖానాపూర్ గ్రామంలో చిన్నారుల సీతారాముల వేషధారణతో ఆకట్టుకున్నారు. రామనామ సంకీర్తనలతో భక్తిభావంతో బాలరాముడే తమ ఇంటికి వచ్చినట్లుగా గ్రామస్తులు పండగలు చేసుకున్నారు. వందల ఏళ్ల ఎదురు చూసిన రామమందిరం కల సకారం కావడం కాల చక్రంలో ఎప్పటికి నిలిచిపోయే అద్భుత ఘట్టంగా పలువురు వేషధారణ చిన్నారులను అభినందించారు.

## హైనా దాడిలో మృతి చెందిన పెంపుడు కుక్కలు

**లింగాల, జనవరి 23 ప్రభాతవార్త:** పొలంలో పెంపుడు కుక్కలపై దాడిచేసి చంపిన సంఘటన లింగాల మండల పరిధిలోని అవుసలికుంట గ్రామ శివారులో సర్వాయికుంట సమీపంలో సోమవారం అర్ధరాత్రి చోటు చేసుకుంది. అవుసలికుంట గ్రామానికి బోయబాలస్వామి తన పొలంలో రెండు పెంపుడు కుక్కలను చెట్టుకు కట్టేసి ఇంటికి వచ్చాడు. దినసరి మాదిరిగానే తెల్లవారు జామున పొలం వద్దకు వెళ్లాడు. పెంపుడు కుక్కలు మృతి చెందడం చూసి చిరుతపులి దాడి చేసిందని భయపడ్డారు. ఫారెస్టు అధకారులకు సమాచారం ఇవ్వడంతో కుక్కలపై దాడిచేసిన సంఘటన స్థలానికి ఫారెస్టు అధికారులు వెళ్లి చూడగా చిరుతపులి దాడి చేయలేదని హైనా దాడి చేసిందని రైతులు ఎవ్వరూ భయపడకూడదని సూచించారు. త్వరలోనే అటవి ప్రాంతంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు.

# విద్యార్థులు ప్రణాళికాబద్ధంగా చదవాలి

**విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారు : డీఈఓ రవిందర్**

**చిన్నచింతకుంట, జనవరి 23 ప్రభాతవార్త:** విద్యార్థులు కష్టపడి చదివితేనే ఉన్నత లక్ష్యాలను చేరుకుంటారని జిల్లా విద్యాధికారి రవిందర్ తెలిపారు. మంగళవారం ఉమ్మడి మండల పరిధిలోని అప్పంపల్లి, కౌకుంట్ల మండలంలోని పేరూర్, కౌకుంట్ల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పదవ తరగతి విద్యార్థులకు పలు సూచనలు చేశారు. మళ్లీ ఉన్నత పాఠశాల జిల్లా స్థాయిలో మంచి గుర్తింపు ఉందని ఆ గుర్తింపును కాపాడాల్సిన బాధ్యత ప్రస్తుతం పదవ తరగతి చదువుతున్న విద్యార్థులపై ఉందని డీఈఓ తెలిపారు. విద్యార్థులు ప్రణాళికాబద్దంగా చదవాలని చదివిన దానిని గుర్తుంచుకొని వార్షిక పరీక్షలు చక్కగా రాసి మంచి గ్రేడ్‌ను సాధించి పాఠశాల పేరును నిలబెట్టాలని డీఈఓ కోరారు. పరీక్షలపై పట్టు సాధించేందుందుకు జిల్లా విద్యాశాఖ ప్రత్యేకంగా స్టడీ మెటీరియల్‌ను రూపొందించిందని విద్యార్థులు వీటిని ఉపయోగించుకుని పరీక్షలపై అవగాహన పెంచుకోవాలని కోరారు. పదవ తరగతిలో సాధించిన మార్కుల ఆధారంగానే విద్యార్థులకు అనేక అవకాశాలు ఉంటాయని డీఈఓ అన్నారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులతో ప్రత్యేకంగా సమీక్ష సమావేశాన్ని ఏర్పాటు చేసి పదో తరగతి ఉత్తీర్ణత



డీఈఓకు బొకే అందజేస్తున్న విద్యార్థినిలు

శాతం పెంచేందుకు ఉపాధ్యాయులు సమిష్టిగా కృషి చేయాల్సిన అవసరం ఉందని అన్నారు. డీఈఓ వెంట సీఎంఓ బాలుయాదవ్ ఉన్నారు. పాఠశాలప్రధానోపాధ్యాయులు రవిశంకర్, కౌకుంట్ల ప్రధానోపాధ్యాయులు సుమన్ మహరాజ్‌లు పాఠశాలలో అమలవుతున్న కార్యక్రమాల గురించి డీఈఓకు వివరించారు.

# బడి వేళలకు బస్సులు నడపాలని విద్యార్థుల ధర్నా

**ఖిల్లాఘణపురం, జనవరి 23, ప్రభాతవార్త:** పాఠశాల సమయాల్లో విద్యార్థులు సరిపడు బస్సులు నడపాలని మోడల్ పాఠశాల విద్యార్థులు ధర్నా చేపట్టారు. మంగళవారం మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో బస్సులు సమయానికి రాకపోవడంతో ఆగ్రహించిన మోడల్ పాఠశాల విద్యార్థులు టిఆర్ఎస్ బిజెపి నాయకులు రోడ్డుపై బైఠాయించి విద్యార్థులకు సరిపడు బస్సులు నడపాలని నినాదాలు చేస్తూ అరగంట పాటు రాస్తారోకో చేశారు. నాయకులకు ఆర్టీసీ అధికారులకు పలుమార్లు వినతి పత్రాలు అందజేసిన పట్టించుకోవడం లేదన్నారు. బస్సు ఫుట్ బోర్డు పై ప్రయాణం చేస్తూ విద్యా ర్థులకు ప్రమాదాలకు గురవుతున్నారని ఇటీవల తెలంగాణ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకంతో ఇంకా ఇబ్బందులకు గురవుతు న్నామని విద్యార్థులు తెలిపారు. వెంటనే నాయకులు ఆర్టీసీ అధికారులు పాఠశాల సమయానికి బస్సులు నడపాలని



పాఠశాల సమయాలకు సరిపడా బస్సులు నడపాలని విద్యార్థులు ధర్నా చేస్తున్న దృశ్యం

అన్నారు. రోడ్డుపై ఇరువైపులా వాహనాలు నిలిచిపోవడంతో హెడ్ కానిస్టేబుల్ శ్రీను నాయకులు విద్యార్థులకు నచ్చజెప్పి బస్సుల విషయం పై అధికారులకు అందజేస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు.

# నేతాజీ ఆశయ సాధనలో ముందుకు సాగుదాం

**-కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్**

**కల్వకుర్తి, జనవరి 23, ప్రభాతవార్త:** భారతదేశ స్వాతంత్ర్య పోరాటంలో తనదైనశైలిలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావడంలో నేతాజీ సుభాష్ చంద్రబోసు కీలక పాత్ర పోషించారని కల్వకుర్తి మాజీ సర్పంచ్ బృంగి ఆనంద్‌కుమార్ అన్నారు. మంగళవారం నేతాజీ 127వ జయంతిని పురస్కరించుకొని కల్వకుర్తి పట్టణంలోని నేతాజీ భవన్‌లో నేతాజీ యువజన సంఘం గౌరవ అధ్యక్షులు గోపిరెడ్డి చిన్న రాంరెడ్డి ఆధ్వర్యంలో నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా బృంగి ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ శాంతి మార్గంలో పోరాటం చేసి భారతదేశానికి స్వాతంత్ర్యం తెచ్చి పెట్టారని, స్వాతంత్ర్య సమరయోధులలో నేతాజీ సుభాష్ చంద్రబోసు చెరిగిపోని ముద్ర వేసుకున్నారన్నారు. సుభాష్‌చంద్రబోస్ అడుగుజాడల్లో నడిచి ప్రతి ఒక్కరిరు ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని ఆయన పేర్కొన్నారు. మహాత్మా గాంధీ అహింస ద్వారా భారతదేశానికి స్వాతంత్ర్యం సిద్ధించదని నమ్మిన సుభాష్‌చంద్రబోసు ఆయుధ పోరాటం ద్వారానే ఆంగ్లేయులను దేశం నుంచి తరిమికొట్టవచ్చని నమ్మి ఆ ఆచరణను అమలులో పెట్టిన మహనీయుడని ఆయన అని కొనియాడారు. నేతాజీ ప్రదర్శించిన సహసాన్ని, త్యాగ నిరితిని స్మరించుకున్నారు. అనంతరం స్థానిక ప్రభుత్వాసుపత్రి వైద్యులు శివరాం సమక్షంలో రోగులకు పాలు, పండ్లు బ్రెడ్లు పంపిణీ చేశా రు. కార్యక్రమంలో కార్యదర్శి రామకృష్ణ, కౌన్సిలర్లు శ్రీను, ఏజాస్, నేతాజీ సభ్యులు దాచేపల్లి శ్రీనివాస్, లింగారెడ్డి, భాస్కర్‌రెడ్డి, భీంరెడ్డి, బృంగి ప్రవీణ్, వెంకట్‌రెడ్డి, శ్యాం, వీరెడ్డి, మధు, సంతుయాదవ్, సురేష్, శ్రీను తదితరులు ఉన్నారు.



రోగులకు పండ్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

# ఘనంగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి

**జయంతి తప్ప వర్ధంతి లేని పోరాటయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్: బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ**



నేతాజీ సుభాష్ చంద్రబోస్‌కు నివాళుల్ల అర్పిస్తున్న బిజెపి నాయకులు

**వనపర్తి ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:** జయంతి తప్ప వర్ధంతి లేని పోరాటయోధుడు అజాద్ హింద్ ఫౌజ్ అధిపతి నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ అన్నారు. మంగళవారం బిజెపి జిల్లా కార్యాలయంలో పట్టణ అధ్యక్షులు బచ్చు రాము అధ్యక్షతన స్వాతంత్ర సమరయోధులు శ్రీనేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా నాయకులు ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి నారాయణ మాట్లాడుతూ ఆంగ్లేయుల పాలనలో ఉన్న భారతదేశానికి అహింసవాదంతోనే స్వాతంత్రం చేకూరుతుందని గాంధీజీ నమ్మితే నేతాజీ సుభాష్ చంద్రబోస్ మాత్రం సాయుధ పోరాటం ద్వారా స్వరాజ్యం సాధించుకోవచ్చని నమ్మి ఆచరణలో పెట్టాడని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి శ్రీశైలం జిల్లా కోశాధికారి భాశెట్టి శ్రీను జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సీతారాములు సుమిత్రమ్మ ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి పి.విష్ణువర్దన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**బిజినేపల్లి, జనవరి 23 ప్రభాతవార్త:** జైహింద్ నినాదంతో తెల్లవారి వెన్నులో వణుకు పుట్టించి భారతీయులలో స్ఫూర్తిని రగిలించిన నేతాజీకి భారతరత్న అవార్డు ఇవ్వాలని గంగారం ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీధర్, ప్రజా వాగ్గేయకారుడు రాజారాంప్రకాష్ అన్నారు. మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతి వేడుకలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. జయంతి వేడుకలో మైనార్టీ జిల్లా జనరల్ సెక్రెటరీ ఎండి నజీర్, వార్డు మెంబర్ ఎంపి పాష, బాలరాజు, గుబ్బరవి, ఈశ్వర్, లవకుశ పాల్గొన్నారు. మంగనూరు ప్రాథమిక పాఠశాలలో నేతాజీ జయంతిలో ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు సురేష్, రత్నశేఖర్, రాజప్ప, యాకుబ్, అలీ మహ్మద్, కురుమయ్య రమాదేవి ప్రకాష్‌రావు, ఊర్మిళ, శ్రీలత, వరమ్మ, కళ్యాణి, సరస్వతి, పరశురాములు పాల్గొన్నారు.



## గణతంత్ర దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించాలి

**● వనపర్తి జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్**



గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను పరిశీలిస్తున్న కలెక్టర్

**వనపర్తి ప్రతినిధి, జనవరి 23, ప్రభాతవార్త:** గణతంత్ర దినోత్సవ వేడుకలు పకడ్బందీగా నిర్వహించేందుకు సన్నాహాలు ప్రారంభించాలని కలెక్టర్ తేజస్ నంద లాల్ పవార్ ఆదేశించారు. మంగళవారం పాయంత్రం అదనపు కలెక్టర్ లోకల్ బాడీస్ సంచిత్ గంగ్వార్, అదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్.తిరుపతి రావు, పోలీస్ అధికారులు, జిల్లా అధికారులతో కలిసి పాలిటెక్నిక్ కళాశాల ప్రాంగణాన్ని పరిశీలించారు. 75వ గణతంత్ర వేడుకలు అద్భుతంగా ఉండాలని సూచించారు. వేడుకకు అవసరమైన వేదిక, స్టాల్, ప్రజలు కూర్చోడానికి పండాల్స్, పోలీస్ పరేడ్ నిర్వహణ వంటి ఏర్పాట్లను పరిశీలించారు. ప్రాంగణం మొత్తం శుభ్రం చేసి, పండాల్స్ ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించేందుకు అనువుగా మైదానం సిద్ధం చేయాలని సూచించారు. 25 వ తేదీన రిహర్సల్ పరిశీలించడం జరుగుతుందన్నారు.

## పడమటి అంజన్న హుండీ లెక్కింపు



**నారాయణపేట ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** మక్తల్ పడమటి ఆంజనేయస్వామి ఉత్సవాల హుండీని మంగళవారం స్వామి ఆవరణలో ఇన్స్‌పెక్టర్ శ్రీనివాస్, వంశ పారంపర్య ధర్మకర్త ప్రాణేషచారి, ఈఓ శ్యాంసుందరచారి ఆధ్వర్యంలో హుండీ లెక్కించగా ఆరు లక్షల 51 వేల 716 ఆదాయం వచ్చింది. పడమటి అంజన్న జాతర ఉత్సవాల ముందు డిసెంబర్ మొదటి వారంలోగా లెక్కించగా ఉత్సవాలు ముగిసిన నెల రోజుల్లో హుండీ లెక్కించడం ఆనవాయితీ. ఈ లెక్కింపు కార్యక్రమంలో ప్రధాని పూజారి ప్రాణేషమేచారి, అరవింద, ఆనందాచారి వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, ఆంజనేయస్వామి, భక్తబృందం పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

**- భార్యకు తీవ్ర గాయాలు**



మృతి చెందిన తిరుమలేష్

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** ఆర్టీసీ బస్సు-భైక్ ఢీకొన్న సంఘటనలో లింగసానిపల్లి గ్రామానికి చెందిన చెంచేటి తిరుమలేష్(28) అనే వ్యక్తి మృతి చెందిన సంఘటన ఊయ్యాలవాడ సమీపంలో చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే... నాగర్‌కర్నూల్ మున్సి పాలిటి పరిధిలోని ఊయ్యాలవాడ సమీపంలో గల మెడికల్ కళాశాల ముందు సాయంత్రం 4.30 గంటల ప్రాంతంలో హైదరాబాద్ డిపోకు చెందిన టీఎస్08యూహెచ్3323 ఆర్టీసీ బస్సు వెనుక భాగం నుంచి టీఎస్31 సి2674 గల ద్విచక్రవాహనాన్ని ఢీకొట్టింది. దీంతో భైక్ నడు పుతున్న తిరుమలేష్ అక్కడికక్కడే మృతి చెందగా, అతని భార్య లక్ష్మి పరిస్థితి విషమంగా ఉండటంతో స్థానికులు జిల్లా జనరల్ ఆసుపత్రికి తరలించి ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం హైదరా బాద్‌కు తరలించారు. ఆర్టీసీ బస్సు డ్రైవర్ నిర్లక్ష్యంగా వెనుక భాగం నుంచి ఢీకొట్టాడని ప్రత్యక్ష సాక్షులు తెలిపారు. పోలీసులు ఈ ఘటనపై కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

## తుంకిలిపూర్ గ్రామ శివారులో వ్యక్తి అనుమానాస్పద మృతి



అనుమానాస్పదంగా మృతి చెందిన వ్యక్తి

**మూసాపేట, జనవరి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని సంకలమద్ది గ్రామ శివారులోని రామస్వామి గుట్టకింద రాజు అనుమానాస్పద మృతి చెందాడు. వివరాల్లోకి వెళితే ఇస్రంపల్లి గ్రామానికి చెందిన బోయరాజు (34) తుంకినిపూర్ గ్రామానికి చెందిన తన అక్క కూతురు జీవనం కొన సాగిస్తున్నాడు. మూడు రోజుల కిందట అనగా శనివారం నుండి రాజు ఇంటికి రాలేదని సొంత గ్రామం అయినటువంటి ఇస్రం పల్లికి వెళ్లిం టాడని అనుకున్నామని భార్య స్వాతి తెలిపింది. కానీ మంగళవారం తుంకినిపూర్ రోడ్డుకు దగ్గరలో రామస్వామి గుట్టు అనుమాన స్థితిలో రాజు విగతజీవిగా బాటసారులకు కనిపించగా గ్రామస్తులకు తెలియ జేయడంతో గ్రామస్తులు బోయ రాజుగా గుర్తించారు. ఇది తెలుసుకున్న కుటుంబ సభ్యులు ఘటన స్థలానికి చేరుకుని కన్నీరు మున్నీరయ్యారు. తుంకినిపూర్ గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. రాజుకు ఇద్దరు కూతుళ్లు మీనాక్షి (6), పల్లవి (4) ఈ విషయం పోలీసులకు తెలియజేయడంతో ఎస్సై కె.శ్రీనివాసులురాజు డెడ్‌బాడీని పోస్టుమ్టాం నిమిత్తం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. రాజు బావ అయినటువంటి కావలి నరసింహులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

## బాలికల శ్రేయస్సే భవితకు మార్గం



విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న దృశ్యం

**బిజినేపల్లి, జనవరి23 ప్రభాతవార్త:** ఆడపిల్లలు ఉన్నత విద్యను పొందితేనే హక్కులు, సమానత్వం సాధ్యమని వ్యవసాయ విశ్వవిద్యాలయం రావెప్ విద్యార్థులు అన్నారు. మంగనూరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ప్రొ॥ జయశంకర్ వ్యవసాయ కళాశాల విద్యార్థులు మంగళవారం జాతీయ బాలికల దినోత్సవం నిర్వహించారు. విద్యార్థులు మాట్లాడుతూ ఆడపిల్లల హక్కుల గురించి చైతన్యం కల్పించడం, బాలిక విద్య ప్రాముఖ్యత, వారి ఆరోగ్యం, పోషణపై అవగాహన పెంచడం వంటివి జాతీయ బాలికల దినోత్సవ లక్ష్యాలన్నారు. బాలికల అభివృద్ధి కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనేక పథకాలు ప్రవేశపెట్టి అమలు పరుస్తున్నాయని వివరించారు. బాలికల సంరక్షణ, వారి చదువులను ప్రోత్సహిస్తూ కేంద్ర ప్రభుత్వం సైతం పలు పథకాలను అమలు చేస్తోందని చెప్పారు. భేటీ పడావో భేటీ బచావో కార్యక్రమంతో భ్రూణ హత్యలు నివారణతో పాటు బాలికా విద్యాభివృద్ధికి బాటలు వేసిందని వివరించారు. బాలికల భవిష్యనిధి కోసం సుకన్య సమృద్ధి యోజన పథకాన్ని అమలు చేస్తోంది. పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినుల మెరుగైన ఆరోగ్యం కోసం పిఎం బాలికా సురక్ష యోజన పథకాన్ని అందుబాటలోకి తీసుకువచ్చిందని చెప్పారు. బ్రిడ్జి కోర్సులను ఏర్పాటు చేసి వయస్సుకు తగ్గ తరగతిలో డ్రాపౌట్ బాలికలు చదువుకునేందుకు అవకాశం కల్పించిందని అన్నారు. అర్థాంతరంగా చదువు మానేసిన బాలికలకు కస్తూర్బా పాఠశాలలు (కెజిబివి) వరంగా మారాయని చెప్పారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు తిరుపతయ్య రావేపు విద్యార్థులు, నిహారిక ప్రణయ, వైష్ణవి, నివేదిత, వైష్ణవిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగిన స్వామివారి రథయాత్ర



**ఇటిక్యాల జనవరి23, ప్రభాతవార్త:** మండల పరిధిలోని పెద్దదిన్నె గ్రామం లో వెలిసిన శ్రీ లక్ష్మి వెంకటేశ్వర స్వామి జాతర బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం రాత్రి రథోత్సవ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు. ఆలయ ధర్మకర్త జయసింహ అర్చకులు గ్రామ పెద్దలు ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారి రథోత్సవ కార్యక్రమం ఘనంగా చేపట్టారు. రథోత్స వాన్ని తిలకించేందుకు చుట్టుపక్కల గ్రామాల నుండి పెద్ద సంఖ్యలో భక్తులు హజరై రథోత్సవ కార్యక్రమంలో పాలుపంచుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులు పెద్ద సంఖ్యలో పూజలు నిర్వహించారు.

## ఎంఈఓకి ఘనంగా వీడ్కోలు



**అలంపూర్ జనవరి 23 ప్రభాతవార్త:** శాంతినగర్‌లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉపాధ్యాయుడిగా విధులు నిర్వహిస్తూ వడ్డేపల్లి మండల ఎంఈఓగా బాధ్యతలు నిర్వహించిన నరసింహ ఇటీవలే బదిలీపై రామాపురం జడ్పీ ఉన్నత పాఠశాలకు వెళ్లారు. ఈ మేరకు శాంతినగర్‌లోని జడ్పీ పాఠశాలలో మంగళవారం వీడ్కోలు సమావేశం ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా వడ్డేపల్లి మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ హజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలను అన్ని విధాలుగా అభివృద్ధి చేయడం అభినందనీయమని తెలిపారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకుని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని కోరారు. అదే విధంగాఉపాధ్యాయులు ఎంఈఓ నరసింహ మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులు చక్కటి ప్రణాళికతో క్రమ శిక్షణ కలిగి కష్టంగా కాకుండా ఇష్టంతో చదివి తల్లిదండ్రులు ఆకాంక్షను నేరవేర్చాలని కోరారు. భవిష్యత్తులో ఉన్నత చదువులు చదివి గొప్పస్థాయిలో ఉండాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు నాగశేషన్, సురేష్ కుమార్, అజయ్‌కుమారి, జనార్దన్, దావీదు, శేషమ్మ, అబ్దుల్‌జావేద్, చెన్నారెడ్డి, రూపబాయి, కళ్యాణి, నాగజ్యోతి, సరితబాయి, ఆంజనేయులు పాల్గొన్నారు.

## పీయూలోనే ఇంజనీరింగ్ కళాశాలను ఏర్పాటు చేయాలి : పీయూ జేఏసీ చైర్మన్



క్యూ ఆవరణలో నిరసన చేపట్టిన జెఎసి, విద్యార్థులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి23 ప్రభాతవార్త:** మహబూబ్‌నగర్‌కు మంజూరైన ఇంజనీరింగ్ కళాశాలను పాలిటెక్నిక్ కళాశాలలో కాకుండా పాలమూరు యూనివర్సిటీలోనే ఏర్పాటు చేయాలని విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో అకాడమిక్ భవనం ముందు నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా పియు జెఏసి చైర్మన్ బత్తిని రాము మాట్లాడుతూ ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా అన్ని రంగాలతో పాటు సాంకేతిక రంగంలో కూడా వెనుకబడి ఉన్నదని అందులో భాగంగానే ఈ జిల్లాకు ఇంజనీరింగ్ కళాశాలను ప్రభుత్వం మంజూరు చేసిందని ఏళ్లు గడుస్తున్నా నేటికి తరగతులు ప్రారంభించలేదని తక్షణమే తరగతులు ప్రారంభించాలని కోరారు. అదేవిధంగా రెగ్యులర్ అధ్యాపకులను నియమించాలని, యూనివర్సిటీలో ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటు చేయడం ద్వారా అనేక మందికి ఉపాధి అవకాశాలతో పాటు సాంకేతిక రంగంలో కూడా నైపుణ్య అభివృద్ధి సాధించవచ్చని తద్వారా యూనివర్సిటీ మరింత అభివృద్ధి చెందడానికి దోహదపడుతుందని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమంలో స్వేరోస్ యూనివర్సిటీ అధ్యక్షుడు సురేందర్, ఎంఎస్ఎఫ్ యూనివర్సిటీఅధ్యక్షుడు సురేందర్, ఎంఎస్ఎఫ్ యూని వర్సిటీ అధ్యక్షుడు మీసాల గణేష్ మాదగ, ఏఐఎస్ఎఫ్ యూనివర్సిటీ అధ్యక్షుడు పవన్‌రెడ్డి, ఎస్ఎఫ్ఐనాయకులుఆంజనేయులు, విద్యార్థి సంఘాల నాయకులు దేవరాజు, చైతన్య, రవి, స్రవంతి, శివ, శ్రీను, కృష్ణ పాల్గొన్నారు.

## రోడ్లపై గుంతలను పూడ్చండి

### జడ్చర్ల మున్సిపల్ కమిషనర్‌కు సిఐటియు నాయకుల వినతి



**జడ్చర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** జడ్చర్ల మున్సిపాలిటీ కేంద్రంలోని ఇందిరా గాంధి చౌరస్తా, విజయ నర్సింగ్ హోమ్ ముందర ఉన్న మట్టి దిబ్బలను తొలగించాలని సిఐటియు నాయకులుజడ్చర్ల మున్సిపల్ కమిషనర్ మహ్మద్ షేక్‌కు వినతి అందజేశారు. స్థానికంగా రోడ్ల మరమ్మతు జరుగు తున్న ఎడల దాదాపు నెలరోజుల కిందట నుండి తీసిన గుంతలను, మట్టిని తొలగించాలని, ప్రజలకు వాహనదారులు చాలా ఇబ్బందికరంగా ఉంది. మున్సిపల్, మిషన్ భగీరథ కాంట్రాక్టర్ల నిర్లక్ష్యం వలన ప్రమాదాలకు గురవుతున్నారని పేర్కొన్నారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ కోసం తీసిన పెద్ద గుంతను మున్సిపల్, మిషన్ భగీరథ సిబ్బంది పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. అంబేద్కర్ చౌరస్తా నుండి ఎల్ఐసి వరకు రెండు వైపుల రోడ్డుమరమ్మతులకు పనులు నత్తనడకన సాగుతుండడంతో వాహనదారులు ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని త్వరితగతిన పూర్తి చేయాలని కోరారు. వినతి పత్రం అందజేసిన వారిలో సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి. సత్యయ్య, సిఐటియు జిల్లా నాయకులు బాగి కృష్ణయ్య డిమాండ్ చేశారు.

## యువతకు స్ఫూర్తి నేతాజీ



**జడ్చర్ల, జనవరి 23 ప్రభాతవార్త:** నేతాజీ సుభాష్ చంద్రబోస్ 127వ జయంతిని పురస్కరించుకుని మంగళవారం గణేష్ యూత్ సేన ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా కావేరమ్మపేట గ్రామ చావిడి దగ్గర ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మహేష్, నాయకులు కృష్ణారెడ్డి (బికెఆర్), బుక్క లక్ష్మయ్య, గోద తిరుపతయ్య, మల్లేష్, యాదయ్య, బుక్క నర్సింలు, బుక్క శ్రీనివాసులు, శేఖర్, వెంకటయ్య, శివకుమార్, గణేష్ యూత్ సేన అధ్యక్షులు గోనెల నరేందర్, సభ్యులు మిద్దె నాగరాజు, బుక్క శివకుమార్, గుండు చంద్రశేఖర్, గుండు శ్రీశైలం ఉన్నారు.

## విద్యార్థులకు ఆల్‌ఇన్ మాడల్ బుక్స్ పంపిణీ

**వనపర్తి టౌన్ జనవరి23 ప్రభాతవార్త:** ప్రతి సంవత్సరం లాగా ఈ సంవత్సరం కూడా 10వ తరగతి విద్యార్థులకి ఆల్‌ఇన్ మాడల్ బుక్స్ ఏంఐయం పార్టీ నుంచి పంపిణీ చేయడం జరిగింది. ముఖ్య అతిథిగా నాంపల్లి ఎమ్మెల్యే మజీద్ హుస్సేన్ మహబూబ్ నగర్ జిల్లా కోఆర్డినేటర్ జబీర్, వనపర్తి అధ్యక్షులు యంఏ రహీం, జనరల్ సెక్రెటరీ జమీర్ ఖాన్, వనపర్తి టౌన్ అధ్యక్షులు యంఏ అప్సర్, ముక్తార్ పాషా, షాదిక్, దిలీషాద్, ఇలియాజ్, ఫయాజ్‌ఖాన్, షోయిల్, తదితరులు ఉన్నారు.

# ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టమ్‌ను పకడ్బందీగా నిర్వహించాలి

### - వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఫంకజ్, సంతోష్





కేంద్ర ఎన్నికల సంఘం ఏర్పాటు చేసిన విడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు

**నాగర్‌కర్నూల్ ప్రతినిధి, జనవరి 23ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం, పట్టుకున్న నగదు, మద్యం వివరాలనిర్వహణకు ఎన్నికల సీజర్ మానిటరింగ్ సిస్టమ్‌ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు ఫంకజ్, సంతోష్‌లు తెలిపారు. ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈఎస్ఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చునని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్రసీఈఓలు, జిల్లారాష్ట్ర స్థాయినోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈఓలు, జిల్లా ఎన్నికల అధికారులతో మంగళవారం న్యూ ఢిల్లీ నుంచి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యంకు సంబంధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించాల్సిన పద్దతులు, ఎఫ్ఎస్‌టీ బృందాలు, వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు, అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. గత ఎన్నికల్లో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను 1.38లక్షల మంది వినియోగించారని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఈ యాప్‌ను పూర్తి స్థాయిలో అభివృద్ధిచేసి అందుబాటులోకి తీసుకు రానున్నట్లు వెల్లడించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌కు ఏఓ చంద్రశేఖర్, డీఆర్డీఓ నర్సింగరావు, జెడ్పీ సీఈఓ ఉష, డీపీఓ కృష్ణ తదితరులు ఉన్నారు.

**గద్వాల ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం పట్టుకున్న నగదు, మద్యం వివరాల నిర్వహణకు ఎన్నికల సీజన్ మానిటరింగ్ సిస్టం ఇఎస్ఎంఎస్‌ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈ ఎస్ఎంఎస్ పోర్టల్‌లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్ర సిఈఓలు, జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈఓలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీరు మంగళవారం న్యూఢిల్లీ నుండి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యంకు సంబంధించి జిల్లా, రాష్ట్రస్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించాల్సిన పద్ధతులు, ఎఫ్ఎస్‌టి బృందాలు, వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు, అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విడత ఎన్నికలలో నగదు, మద్యం సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం ఆప్‌లో పొందుపరచనున్నట్లు వారు వెల్లడించారు. అంతేకాక నగదుకు సంబంధించి క్యూఆర్ కోడ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను 1 లక్ష 38 వేల మంది వినియోగించడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఈ యాప్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు వెల్లడించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ నోడల్ అధికారులు, ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు, స్టాటిక్ సర్విలేయన్స్, టీం సభ్యులతో అసెంబ్లీ ఎన్నికల తరహాలో హౌస్ ఆఫ్ పార్లమెంట్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలన్నారు. కొన్ని మార్పులు ఉంటాయని, వాటిని ఎలక్షన్ హ్యాండ్ బుక్‌లో ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా ఆఫ్ కండక్ట్ ఎంసిసి నిబంధనలు, ఫ్లయింగ్ స్క్వాడ్ సర్విలేయన్స్ టీం బాధ్యతలను, ఈఎస్ఎంఎస్ యాప్ డౌన్‌లోడ్, లాగిన్ అయ్యే విధానంపై వివరించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్లు అపూర్వ చౌహాన్, చీర్ల శ్రీనివాసులు, ఆర్డీఓ చంద్రకళ, స్పెషల్ డిప్యూటి కలెక్టర్ సుబ్రహ్మణ్యం, సిసెక్షన్ సూపరింటెండెంట్ నరేష్, జిల్లా ఎన్నికల నోడల్ అధికారులు, ఎఫ్ఎస్‌టి, ఎస్ఎస్‌టి, టీం మెంబర్స్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన

### రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారానే ప్రమాదాలను నివారించగలం : ఎస్సై వెంకటేష్



వాహనదారులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

**కెటిదొడ్డి, జనవరి 23 ప్రభాతవార్త:** కెటిదొడ్డి మండల పోలీస్ స్టేషన్ ముందర రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ రితిరాజ్ మండల పోలీస్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా మూడు రోజులపాటు హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ మూడు రోజుల తరువాత హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించడంతో పాటు జరిమానాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా కెటిదొడ్డి ఎస్సై మండల కేంద్రంలోని రోడ్లపై వెళ్లే వాహనదారులు వారి భద్రత కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ ధరించిన వాహనదారులకు పుష్పాలు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఇంటినుండి బయటకు వెళ్లేటప్పుడు తప్పరిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, బయటకు వెళ్లిన తనకోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని వాహనదారులు గుర్తించాలని, అనుకోని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అందులో హెల్మెట్, సీటిబెల్టు తప్పని సరి ధరించాలని, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యంత్రాగి డ్రైవింగ్ చేయటం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయడం వంటివి చేయవద్దని కెటిదొడ్డి మండల ఎస్సై వి.వెంకటేష్ వాహనదారులకు సూచించారు. కార్యక్రమంలో కెటిదొడ్డి మండల ఎస్సై వి. వెంకటేష్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## బిజెపిపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవు

- బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ



నిరసన కార్యక్రమంలో మాట్లాడుతున్న బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ

**వనపర్తి ప్రతినిధి, జనవరి23, ప్రభాతవార్త:** బిజెపి పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తీవ్ర పరిణామాలు తప్పవని బీజేపీ జిల్లా అధ్యక్షుడు డి.నారాయణ అన్నారు. బీజేపీ పై కాంగ్రెస్ పార్టీ అనుచిత వ్యాఖ్యలకు వ్యతిరేకంగా బిజెపి పట్టణ అధ్యక్షుడు బచ్చు రాము అధ్యక్షతన మంగళవారం జిల్లా కేంద్రంలోని రాజీవ్ చౌరస్తాలో స్థానిక నాయకులతో కలిసి నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు డి.నారాయణ మాట్లాడుతూ ఐదు దశాబ్దాలుగా దేవాలయ నిర్మాణానికి నోచుకోని ప్రపంచ ఆరాధ్య దైవం శ్రీరాముడు టెంట్ కింద కొలువై ఉంటే స్వాతంత్రం వచ్చినాక అత్యధిక కాలం దేశాన్ని పాలించిన కాంగ్రెస్ పార్టీ ఓటు బ్యాంకు రాజకీయాలకు తెరలేపి రామాలయాన్ని వివాదంలోకి నెట్టింది తప్ప పరిష్కారానికి మార్గం కనుక్కో లేదని తీవ్రంగా విమర్శించారు. జనవరి 22న అయోధ్యలో రాముడి పున ప్రతిష్ట సందర్భంగా అస్సాం రాష్ట్రంలో రాహుల్ గాంధీ నిర్వహిస్తున్న జోడో యాత్రలో ఆ రాష్ట్ర పోలీసులు శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగాయాత్ర వెళ్లే మార్గాన్ని దారి మళ్లించమన్నందుకు యాత్రలో ఉన్న కాంగ్రెస్ గుండాలు అక్కడున్న మూకలను రెచ్చగొట్టి అల్లర్లు జరగడానికి ప్రయత్నం చేశారని కానీ పోలీసులు కాంగ్రెస్ కుట్రలకు అడ్డుకట్ట వేయడంతో తన యాత్రకు మైలేజ్ రాలేదని దురుద్దేశంతోనే బిజెపి కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ యాత్ర మీద దాడి చేశామని, అయోధ్య రామ మందిరం ప్రాణప్రతిష్ట వార్తలను జాతీయ మీడియాలో రాకుండా ప్రయత్నం చేశారని విమర్శించారు. వనపర్తి జిల్లా కేంద్రంలో మాజీ మంత్రి డా. చిన్నా రెడ్డి కొవ్వొత్తులు చేత పట్టుకొని నిరసన చేస్తూ బిజెపి గుండాలు కాంగ్రెస్ పార్టీ నాయకుల పై దాడి చేశారని తన స్థాయికి తగని మాటలు మాట్లాడారని దేశం కోసం ధర్మం కోసం పని చేసే బిజెపి పార్టీలో గుండాలు ఉండరని, కాంగ్రెస్ పార్టీ అంటేనే గుండాలు, దొంగలు, రౌడీలు పార్టీ అని ప్రజలందరికీ తెలుసునని మాజీ మంత్రి తన స్థాయిని దిగదర్చుకొని మాట్లాడితే భవిష్యత్తులో తీవ్ర పరిణామాలు ఉంటాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఓబీసీ మోర్చా రాష్ట్ర అధికార ప్రతినిధి బి.శ్రీశైలం జిల్లా ఉపాధ్యక్షులు ఏ.సీతారాములు, సుమిత్రమ్మ ఆర్.వెంకటేశ్వర్ రెడ్డి పి.విష్ణువర్దన్ రెడ్డి జిల్లా అధికార ప్రతినిధి మీడియా ఇన్చార్జి పెద్దిరాజు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఈఎస్ఎంఎస్ పకడ్బందీగా నిర్వహించాలి

- విడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశం
- పాల్గొన్న కలెక్టర్ రవినాయక్





విసిలో మాట్లాడుతున్న కేంద్ర ఎన్నికల అధికారులు, హాజరైన కలెక్టర్ జి. రవినాయక్, అదనపు కలెక్టర్లు, అధికారులు

**మహబూబ్‌నగర్ బ్యూరో, జనవరి23 ప్రభాతవార్త:** ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సమయంలో డబ్బు, మద్యం పంపిణీ నిరోధం పట్టుకున్న నగదు, మద్యం వివరాల నిర్వహణకు ఎన్నిల సీజన్ మానిటరింగ్ (ఇఎస్ఎంఎస్)ను పకడ్బందీగా నిర్వహించనున్నట్లు కేంద్ర ఎన్నికల సంఘం అధికారులు పంకజ్, సంతోష్ తెలిపారు. ఎన్నికల సందర్భంగా సీజ్ చేసే నగదు, మద్యం వివరాలను ఈఎస్ఎంఎస్ పోర్టల్ లో మొబైల్ యాప్ ద్వారా నమోదు చేయవచ్చని, డేటా నిర్వహణ, జిల్లా ఎన్నికల అధికారులు, రాష్ట్ర సీఈఓలు, జిల్లా, రాష్ట్రస్థాయి నోడల్ అధికారుల పాత్ర, తదితర అంశాలపై తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, తమిళనాడు తదితర రాష్ట్రాల సీఈఓలు, జిల్లా ఎన్నికల అధికారులతో వీరు మంగళవారం న్యూఢిల్లీ నుండి విడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలులో ఉన్న సందర్భంలో పట్టుకునే నగదు, మద్యంకు సంబంధించి జిల్లా, రాష్ట్ర స్థాయిలో 25 ఏజెన్సీలను గుర్తించడం జరిగిందని, ఇందులో భాగంగా అనుసరించవలసిన పద్ధతులు, ఎఫ్ఎస్‌టి బృందాలు, వ్యయ నిర్వహణ కమిటీలు ఆప్ ద్వారా డేటా నమోదు, జిల్లా ఎన్నికల అధికారుల బాధ్యతలు, అదే సమయంలో రాష్ట్ర ఎన్నికల ప్రధాన అధికారుల బాధ్యతలు, తదితర అంశాలపై పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు. ఈ విడత ఎన్నికలలో నగదు, మద్యం సీజ్ చేసిన తర్వాత వాటి విడుదలకు సంబంధించిన వివరాలను సైతం ఆప్‌లో పొందుపరచనున్నట్లు వారు వెల్లడించారు. అంతేకాక నగదుకు సంబంధించి క్యూఆర్ కోడ్‌ను అభివృద్ధి చేయనున్నట్లు తెలిపారు. కేంద్ర ఎన్నికల సంఘం ద్వారా గత ఎన్నికలలో రూపొందించిన క్యూఆర్ కోడ్‌ను 1 లక్ష 38 వేల మంది వినియోగించడం జరిగిందని, రానున్న పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైన అనంతరం ఈ యాప్‌ను పూర్తిస్థాయిలో అభివృద్ధి చేసి అందుబాటులోకి తీసుకురానున్నట్లు వారు వెల్లడించారు. ఈ విడియో కాన్ఫరెన్స్‌కు జిల్లా కలెక్టర్ జి. రవినాయక్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, స్పెషల్ కలెక్టర్ నటరాజ్, అసెంబ్లీ ఎన్నికల వ్యయ నిర్వహణ నోడల్ అధికారులుగా పని చేసిన డిసిఓ సుధాకర్, జిల్లా ఆడిట్ అధికారి శ్యాంసుందర్, జిల్లా ఇన్ఫర్మేటిక్ అధికారి సత్యనారాయణమూర్తి, ఎఫ్ఎస్‌టి బృందాల అధిపతులు హాజరయ్యారు.

## రోడ్డు భద్రత నియమాలు పాటిస్తూ ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలి

### గద్వాల జిల్లా ఎస్పీ రితిరాజ్



హెల్మెట్ ధరించి వెళ్తున్న వాహనదారులకు గులాబీ పువ్వు అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న ఎస్సైలు, పోలీసులు

**గద్వాల ప్రతినిధి, జనవరి 23 ప్రభాతవార్త:** రోడ్డు భద్రతా నియమాలను పాటించడం ద్వారానే రోడ్డు ప్రమాదాలను నివారించగలం అని జిల్లా ఎస్పీ రితిరాజ్ తెలిపారు. రోడ్డు భద్రతా వారోత్సవాలను పురస్కరించుకుని రోడ్డు భద్రతా నియమాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా ఎస్పీ పోలీస్ అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా మూడు రోజుల పాటు హెల్మెట్ ధరించిన వారిని అభినందిస్తూ మూడు రోజుల తరువాత హెల్మెట్ ధరించని వారికి జరిమానాలు విధించడంతో పాటు జరిమానాలు చెల్లించే విధంగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా ఆయా పోలీస్ స్టేషన్‌ల అధికారులు తమ పరిధిలోని రోడ్లపై వెళ్లే వాహనదారులు వారి భద్రత కోసం రోడ్డు భద్రతా నియమాలను పాటిస్తూ హెల్మెట్ ధరించిన వాహనదారులకు గులాబీ పువ్వులు అందజేసి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి వాహనదారుడు ఇంటి నుండి బయటకు వెళ్లేటప్పుడు తప్పనిసరిగా రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని, బయటకు వెళ్లిన తనకోసం కుటుంబ సభ్యులు వెయ్యి కళ్లతో ఎదురు చూస్తుంటారన్న విషయాన్ని వాహనదారులు గుర్తించాలని, అనుకోని ప్రమాదాల వల్ల కుటుంబాలు ఇంటి పెద్దదిక్కును కోల్పోతే కుటుంబం మొత్తం రోడ్డున పడుతుందని కావున వాహనదారులు రోడ్డు భద్రతా నియమాలను పాటించాలని అందులో హెల్మెట్, సీట్ బెల్టు తప్పనిసరి ధరించాలని, అతివేగం, ర్యాష్ డ్రైవింగ్, మద్యం త్రాగి డ్రైవింగ్ చేయడం, మొబైల్స్ వినియోగిస్తూ డ్రైవింగ్ చేయటం వంటివి చేయవద్దని పోలీస్ అధికారులు వాహనదారులకు సూచించారు.

## భూసేకరణ వివరాలు ధరణి పోర్టల్‌లో మార్కింగ్ చేయాలి : జిల్లా కలెక్టర్

మొదటి పేజీ తరువాయి భాగం..

భూ సేకరణ వివరాలను ధరణి పోర్టల్ లో మార్కింగ్ చేయాలని అధికారులకు ఆదేశాలుజారీ చేసారు. కోర్టు కేసులకుసంబంధించి సకాలంలో పారా వైజ్, రిమార్క్స్, కౌంటర్స్, సూచనలు సకాలంలో పంపి న్యాయపరంగా ఎదురయ్యే సమస్యలు పరిష్కరించాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్‌తో పాటుఅదనపు కలెక్టర్ రెవెన్యూ ఎస్‌తిరుపతి రావు, ఎస్డీసీ సీహెచ్ వెంకటేశ్వర్లు, నీటిపారుదల, పంచాయతీరాజ్, రెవెన్యూఅధికారులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించాలి

మొదటి పేజీ తరువాయి భాగం..

ఎక్కువ మందిని తీసుకెళ్లకుండా గట్టినిఘా ఉంచాలని అన్నారు. అంతేకాక రోడ్డు నియమాలను పాటిస్తూవాహనాలు నడపడం వల్ల సురక్షితంగా ఉంటుందని అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని, గట్టి నిఘా వల్లనే వాహనాలు నడిపే వారిలో భయం వస్తుందని తెలిపారు. అదే విధంగా జాతీయ రహదారిపై దాబాల్లో అక్రమ మద్యం వంటి వాటిని అరికట్టడంపై ఎక్సైజ్‌శాఖ దృష్టి సారించాలని తెలిపారు. రోడ్డు భద్రతపై చిన్న చిన్న విడియోలను రూపొందించి ఆయా సందర్భాలలో తెలియజేస్తే బాగుంటుందని ఆయన రోడ్డు రవాణా శాఖ అధికారులకు సూచించారు. ఆర్డీఓ దుర్గా ప్రమీల, మోటార్ వెహికల్‌ఇన్స్‌పెక్టర్ నరేష్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్. మోహన్‌రావు, డిఆర్ఓ కెవివి రవికుమార్, జిల్లా అధికారులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతి హామీ నేరవెర్చాలి

- రామన్నగట్టు రిజర్వాయర్‌తోనే రైతులకు లబ్ధి
- మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి



సమావేశంలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్‌రెడ్డి

**పానుగల్, జనవరి 23 ప్రభాతవార్త:** కొల్లాపూర్ నియోజకవర్గంలో గత ప్రభుత్వం మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ మంజూరు చేసిన అభివృద్ధి పనులను వెంటనే ప్రారంభించి పూర్తి చేయాలని మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి డిమాండు చేశారు. మంగళవారం మండల కేంద్రంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశానికి బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రంగినేని అభిలాష్ రావుతో కలిసి ఆయన ముఖ్య అతిథిగా హజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టిన సమన్వయ లోపంతో ఓటమి చెందడం జరిగిందన్నారు. అభివృద్ధిపై దృష్టి సారించి చేసిన అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లడంలో విఫలం చెందామన్నారు. రాబోవు పార్లమెంటు ఎన్నికలతో పాటు స్థానిక సంస్థల ఎన్నికలో పార్టీ బలపరిచిన అభ్యర్థుల గెలుపుకోసం కలిసికట్టుగా కృషి చేయాలన్నారు. నియోజకవర్గ అభివృద్ధి కోసం ఎన్నో అభివృద్ధి పనులను మంజూరు చేయడం జరిగిందన్నారు. కొల్లాపూరు మున్సిపాలిటీ అభివృద్ధికి మంజూరు చేసిన 25కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను ప్రారంభించాలని నియోజకవర్గ కేంద్రంలో పాలిటెక్నిక్ కళాశాలను వెంటనే ప్రారంభించాలన్నారు. మండలంలోని రామన్నగట్టు రిజర్వాయర్ పనులకు వెంటనే అనుమతులు తీసుకుని పనులను ప్రారంభించాలని అదే విధంగా పసుపుల బ్రాంచ్ కెనాల్ పనులను వెంటనే చేపట్టి రైతాంగానికి సాగునీరు అందించాలని డిమాండు చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ మామిళ్లపల్లి శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ ఎస్టీ సెల్ జిల్లా అధ్యక్షుడు చంద్రశేఖర్ నాయక్, రైతు బంధుమండల అధ్యక్షుడు వెంకటయ్యనాయుడు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు దామోదర్‌రెడ్డి, శేఖర్, సర్పంచులు, ఎంపీటీసీలు, బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదాలను నివారించడమే ప్రధాన లక్ష్యం

- వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి



**వనపర్తి టౌన్ జనవరి 23 ప్రభాతవార్త:** తెలంగాణ రాష్ట్ర డిజిపి రవి గుప్తా ఐపిఎస్ రోడ్డు సేఫ్టీ వింగ్ డిజి శ్రీ గౌతమ్ సావంగ్, ఐపిఎస్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా తెలంగాణ రాష్ట్ర ఎస్పీలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో రోడ్డు భద్రత వారోత్సవాలు గురించి ఎస్పీలకు పలు సూచలు చేశారు. ఇట్టి సమావేశంలో వనపర్తి జిల్లా ఎస్పీ రక్షిత కె.మూర్తి ఐపిఎస్ డిజికి వివరిస్తూ వనపర్తి జిల్లా నందు రోడ్డు ప్రమాదాలను నివారించడానికి ప్రత్యేక కార్యచరణ రూపొందించి అవలంబిచబోతున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రధానంగా జిల్లా వ్యాప్తంగా రోడ్డు ప్రమాదాలను తగ్గించడం, రోడ్డు ప్రమాదాలకు గల కారణాలను విశ్లేషించి ప్రమాదాలకు గురికాకుండా తగు చర్యలను తీసుకో వాలని జిల్లాపోలీసులకు సూచించారు. వనపర్తి జిల్లాలోని గల హాట్స్పాట్లను అనగా ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరిగే చోట్లను గుర్తించాలని ఎస్ఐలను ఆదేశించారు. అదే విధంగా సైన్‌బోర్డులను ఏర్పాటు చేయాలని సూచించారు. గ్రామాలలో ప్రమాద నివారణలు గురించి వివరించాలని తెలిపారు.